**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు అంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 231 ఆదివారం, మార్చి 23, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## ఐక్యంగా పోరాడుదాం..
# బీజేపీని అడ్డుకుందాం

**జనాభా దామాషాతో చేపడితే దక్షిణాది రాష్ట్రాలు గళం కోల్పోతాయి: రేవంత్**

**తర్వాతి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిద్దామని ప్రతిపాదన**

**ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు భారీ సభను ఏర్పాటు చేస్తామని వెల్లడి**



**నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడుదామని, అసమగ్ర పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా చెన్నైలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అంశంపై అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన తమిళనాడు సీఎం స్టాలిన్‌ను అభినందించారు. సమావేశంలో రేవంత్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..**

చెన్నై: "ప్రస్తుతం దేశం పెద్ద సవాల్ ఎదుర్కొంటోంది. జనాభాను నియంత్రించాలని 1971లో దేశం నిర్ణయించినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే.. ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు విఫలమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధి సాధించాయి. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఖజానాకు పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ కూడా తక్కువ మొత్తాన్ని తిరిగి పొందుతున్నాయి. తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే..

(మిగతా 2వ పేజీలో)





## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి
# చంద్రబాబు సమీక్ష

**ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ**

**కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష**

**కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు**

రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆర్థిక శాఖలో నెలకొన్న పరిస్థితులపై ఆయన చర్చించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావలసిన నిధులపై అధికారులతో సమీక్షించారు. కేంద్రంలోని వివిధ శాఖల నుంచి రావలసిన నిధులు సత్వరం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి, నిధులు సకాలంలో విడుదల అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఐదు శాఖల నిధులు రావాల్సి ఉందని అధికారులు తెలియజేశారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులు రాబట్టాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

# జస్టిస్ యశ్వంత్‌పై విచారణకు త్రిసభ్య కమిటీ



న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నగదు దొరికిన ఘటనపై సమగ్ర విచారణకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా శనివారం త్రిసభ్య కమిటీ నియమించారు. ఈ కమిటీలో పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షీల్ నాగ్, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.ఎస్.సంధావాలియా, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అనూ శివరామన్‌ను సభ్యులుగా నియమించారు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మకు ఎలాంటి న్యాయ సంబంధిత

(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రోడ్లే వేయలేదు

**యాగాలు చూడడమే ప్రశాంత్‌రెడ్డి పని**

**రోడ్లు, బ్రిడ్జిలు కట్టడం నాపని: కోమటిరెడ్డి**

**క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తారా: ప్రశాంత్**

**సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్**

**కోమటిరెడ్డి తప్పుడు సమాధానం ఇచ్చారంటూ స్పీకర్‌కు ఫిర్యాదు**



# తెలంగాణ సంపదపై గుంట నక్కల్లా కన్నేశారు

**:: బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు**



హైదరాబాద్: 'తెలంగాణ సంపద మీద గుంట నక్కల మాదిరిగా అందరూ కన్నేశారు. ఇప్పుడు ఉన్న పాలకులు సరిగా పని చేస్తలేరట.. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నా యి. కూటమి కట్టకుండా చంద్రబాబు అక్కడ (ఏపీలో) మళ్లీ అధికారంలోకి వచ్చేవాడా? అలాంటి వారిని ఏవో అద్భుత శక్తులు ఉన్నవారిగా మనకు చూపే కుట్రలు జరుగుతున్నాయి. తెలంగాణను ఆగం చేసేందుకు కొందరు ఎప్పుడూ రెడీగా ఉంటారు. వీరిపట్ల తెలంగాణ యువత అప్రమత్తంగా ఉండాలి. ఒక పొరపాటు జరిగినా జీవితకాలం దుఃఖం తప్పదు'అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. 'గోదావరి కన్నీటి గోస'పేరిట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలో రామగుండం నుంచి

(మిగతా 2వ పేజీలో)



# దక్షిణాదిపై వివక్ష మరింత పెరిగింది

**దేశాన్ని నడిపిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం: కేటీఆర్**

**జనాభా దామాషాతో డీలిమిటేషన్‌తో నియంతృత్వంవైపు అడుగులు**

**దేశంలో ఓ ప్రాంతం మరో ప్రాంతంపై ఆధిపత్యం చలాయించేలా ఉండొద్దు**

**అభివృద్ధి సాధించిన ప్రాంతాలను ప్రోత్సహించాలే తప్ప శిక్షించవద్దని వ్యాఖ్య**

చెన్నై: దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదని.. ఈ మధ్యకాలంలో ఈ వివక్ష, అన్యాయం మరింత పెరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు పేర్కొన్నారు. కేంద్రం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్నీ ఉత్తరాదికే పరిమితం కావడం ఇందుకు ఒక ఉదాహరణ అని చెప్పారు. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దీన్ని మరింత పెంచేలా డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొచ్చిందని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ సంపదపై గుంట నక్కల్లా కన్నేశారు



కొండపోచమ్మ సాగర్ వరకు ఈ నెల 17న ప్రారంభమైన 180 కిలోమీటర్ల పాదయాత్ర శనివారం ముగిసింది. ఈ సందర్భంగా పాదయాత్రగా వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ సమావేశమై మాట్లాడారు. 'తెలంగాణ నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తరఫున ఎనిమిదేసి మంది ఎంపీలను గెలిపించినా ఏకాణా పని జరగడం లేదు. బీఆర్ఎస్ ప్రతినిధులను పార్లమెంటుకు పంపిస్తే కొట్లాడి మన హక్కులు సాధించుకునేవాళ్లం. ఈ దిశగా ఇప్పటికైనా తెలంగాణ సమాజం ఆలోచన చేయాలి'అని సూచించారు.

**వ్యక్తిగతంగా ఎవరిపైనా కోపం లేదు**

'తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసింది. ఆ ఆవేదనతోనే వాళ్లను ఉద్యమ కాలంలో దద్దమ్మలు, సన్నాసులు అని తెలంగాణ సమాజం తరఫున అన్నాను. అంతేతప్ప నాకు వ్యక్తిగతంగా ఎవరి మీద కోపం ఎందుకు ఉంటుంది? రామగుండం ఎమ్మెల్యేకు నీటి గోసపై మాట్లాడే అవకాశమున్నా మౌనంగా ఉంటే ఏమనాలి? బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టుతో అలుగు పారితే ఇప్పుడు చెరువులు, కుంటలు అడుగంటాయి. కొట్లాడి సాధించిన తెలంగాణను ఎంతో జాగ్రత్తగా నిలబెట్టినా ప్రజలు కొత్త ప్రభుత్వానికి తెచ్చుకున్నారు. అది వాళ్లిష్టం అయినా ఫలితాన్ని లోకం చూస్తోంది. తెలంగాణలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు మొదటి నుంచీ నీటి సమస్యను ఆర్థిక సమస్యగా చూడడం ఒక అవలక్షణంగా మార్చుకున్నారు. గల్ఫ్ దేశాలతో పాటు చెన్నై వంటి నగరాల్లోనూ ఎంతో ఖర్చుతో సముద్రపు నీటిని మంచినీటిగా మార్చుకుంటున్నారు. తెలంగాణలోనూ ఖర్చుకు వెనుకాడకుండా తాగు, సాగునీరు అందించాల్సిందే'అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**పేదల ఇండ్లను కూల్చుతున్నారు**

'పల్లెల నుంచి బతుకుదెరువు కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వచ్చిన పేదలకు మనం అండగా నిలిస్తే.. ప్రస్తుత ప్రభుత్వం వారి ఇండ్లను కూల్చివేస్తోంది. హైడ్రా కూల్చివేతలతో ఆవేదన చెందుతున్న ప్రజలు.. 'కేసీఆర్ అన్నా.. ఎక్కడున్నవు.. రావే'అని పిలుస్తున్నారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం మరొకరిని చేయమంటే ఎలా? పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మళ్లీ పాదయాత్రలు, ధర్నాలు, ఆందోళనలు మొదలయ్యాయి. తెలంగాణలో సమస్యలకు నాటి ప్రధాని నెహ్రూ మొదలుకొని సోనియాగాంధీ వరకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీయే. రాష్ట్రంలో మళ్లీ సాగు, తాగునీరు, విద్యుత్ కష్టాలు ఎందుకు వస్తున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. భవిష్యత్తు తరాలను బాగుచేసే దిశగా ఆలోచించాలి. ప్రధాని మోదీ నా మెడపై కత్తి పెట్టినా నేను ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. బెల్లం ఉన్న దగ్గరకు ఈగలు వస్తాయి. అధికారం పోగానే కొందరు పార్టీకి దూరమవుతారు. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్ పార్టీదే. సింగిల్‌గా అధికారంలోకి వస్తాం. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. ప్రతీ కార్యకర్త కేసీఆర్‌లా తయారై తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి'అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేసీఆర్‌కు పార్టీ నేత బొడ్డు రవీందర్ నాగలి బహూకరించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, పుట్ట మధు, పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, నారాయణదాస్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రోడ్లే వేయలేదు



హైదరాబాద్, మార్చి 22 : "మేం అటు ఇటు ఎక్కడికీ పోం. పదేళ్లు ఇక్కడే (అధికారంలో) ఉంటాం. మీ (బీఆర్ఎస)లాగా ఎక్కువ మాట్లాడం.. పని ఎక్కువ చేస్తాం" అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసెంబ్లీలో అన్నారు. శనివారం ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి సమాధానమిచ్చే క్రమంలో విమర్శలు, ప్రతివిమర్శలు చోటుచేసుకున్నాయి. కోమటిరెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం అసెంబ్లీ బయట కూడా వీరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రహదారుల నిర్మాణం' అనే అంశంపై వచ్చిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి సమాధానమిస్తూ.. తాము పీపీపీ విధానంలో కాకుండా హైబ్రిడ్ యాన్యునిటీ మోడల్ (హ్యామ్)లో రోడ్లు వేస్తామన్నారు. ఈ విధానంలో 2016లో జాతీయ హైవేను ప్రారంభించి, ఇప్పటికే 8 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. అయితే రోడ్ల పనులపై మంత్రి సూటిగా సమాధానం చెప్పాలని, అటు ఇటు పోవద్దని వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. దీంతో తాము ఎక్కడికీ పోమని, పదేళ్లు ఇక్కడే ఉంటామని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఆరేళ్ల క్రితం తాను భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఏ విధంగా ఉందో... ఈ రోజు కూడా అలాగే ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క మంచి పని అయినా చేశారేమో చెప్పాలన్నారు.

**రోడ్ల మీద ఏమీ రాదని వదిలేశారు..!**

"మీ ప్రాధాన్యం కాళేశ్వరం, లిఫ్టులు మాత్రమే. రోడ్ల మీద ఏమీ రాదని.. వాటిని ప్రాధాన్యంలేని జాబితాలో పెట్టారు. ప్రశాంత్‌రెడ్డికేమో సచివాలయం కట్టాలి.. ప్రగతిభవన్, ఫామ్‌హౌసలలో యాగాలు చూసుకోవాలి.. అదే పని. కానీ, నాకు యాగాలు, యజ్ఞాలు లేవు. రోడ్లు వేయాలె.. బ్రిడ్జి కట్టాలె.. ఇవే నా పనులు" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "పదేళ్లు రోడ్లు వేశామా? లేదా? గుంతలు పూడ్చలేదని నా క్యారెక్టర్‌ను అసాసినేట్ చేస్తే ఎలా? సీఆర్ఎఫ్ నిధులు తెచ్చామా? లేదా? ప్రభుత్వ శాఖ నుంచి పత్రాలు తెప్పించుకొని మీరే (స్పీకర్) పరిశీలించండి" అని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మొత్తం రోడ్లు, భవనాల శాఖకు చెందిన రోడ్ల పురోగతి మందగించిందన్నారు. గతంలో ప్రారంభించిన రోడ్లు కూడా ఆగిపోయాయని, కాంట్రాక్టర్లు కూడా బిల్లులు రావడం లేదంటున్నారని తెలిపారు. 17 వేల కిలోమీటర్లు రూ.28 వేల కోట్లతో టార్గెట్ పెట్టారని, ఇవన్నీ ఆర్అండ్‌బీ రోడ్లేనా, లేక పంచాయతీ రోడ్లో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను యాగాలు చేస్తానని, తనకు భక్తి ఉందని అన్నారు.

**హ్యామ్ పేరుతో భారం వేస్తారా?**

హ్యామ్ రోడ్లతో పదేళ్లపాటు ఆర్థిక భారం వేస్తారా? రోడ్ల ఎంపిక ఏ విధంగా చేశారు? శాసనసభ్యుల భాగస్వామ్యం ఉందా? అని బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు ప్రశ్నించారు. అయితే, "ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి కడితే మేం అడ్డం పడుకున్నామా? 57 వేల ఉద్యోగాలు మీరే ఇచ్చామంటున్నారు.. మరి నియామక పత్రాలు ఇవ్వడానికి టైం ఎందుకు దొరకలేదు? బంగారు తెలంగాణ అంటూ మొత్తం నాశనం చేశారు. మామ, అల్లుడు, కొడుక్కి అటాక్ చేయడం ఒక్కటే తెలుసు." అంటూ కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు.. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం.. రోడ్లు, భవనాల శాఖపై తాము అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి శాసనసభలో తప్పుడు సమాధానం ఇచ్చారంటూ హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి.. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు వెంకట్‌రెడ్డికి సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మంత్రి సమాధానం పూర్తిగా అవాస్తవమని పేర్కొంటూ ఆధారాలు సమర్పించారు. శాసనసభలో పచ్చి అబద్ధాలు మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. మంత్రి కోమటిరెడ్డి అసెంబ్లీలోని తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితుడిని సీఎంను చేస్తానని లక్షల సార్లు చెప్పి, మాట తప్పిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు.



# ఆలు లేదు.. చూలు లేదు.. డీలిమిటేషన్‌పై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: డీలిమిటేషన్‌కు విధి విధానాలు ఇంకా ఖరారే కాలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీరు ఆలు లేదు.. చూలు లేదు.. అన్నట్లుగా ఉందంటూ చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశంపై ఆయన వ్యాఖ్యానించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే అపోహలు సృష్టిస్తున్నాయని దుయ్యబట్టారు. బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని.. దక్షిణాదిపై మోదీకి ప్రత్యేకమైన ప్రేమ ఉంది. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగదని కిషన్‌రెడ్డి అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నా పార్టీ బీజేపీ. దక్షిణాది అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. దక్షిణ భారతదేశానికి సంబంధించి వీళ్ల సర్టిఫికెట్? అవసరం లేదు" అంటూ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. "అన్ని ప్రాంతాలకు బీజేపీ సమ న్యాయం చేస్తోంది. స్టాలిన్‌కు దురద పుడితే రేవంత్, కేటీఆర్ వెళ్లి గోకుతున్నారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే లేని పోని హడావుడి చేస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద బురద చల్లుతున్నారు" అని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# 'ఎస్ఎల్‌బీసీ'పై రేపు సీఎం సమీక్ష

## 12 ఏజెన్సీల ఉన్నతాధికారులతో భేటీకానున్న రేవంత్‌రెడ్డి

## హాజరుకానున్న జాతీయ, అంతర్జాతీయ నిపుణులు

## ఇకపై ఏం చేయాలనే విషయమై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



మహబూబ్‌నగర్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటనలో గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు నెల రోజులుగా జరుగుతున్న సహాయక చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో వ్యూహం మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం శాసనసభ కమిటీ హాల్‌లో సహాయక చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 ఏజెన్సీల ఉన్నతాధికారులను ప్రభుత్వం ఈ సమావేశానికి పిలిచింది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) మాజీ డీజీ/ఆర్మీ మాజీ ఈఎన్‌సీ జనరల్ హర్పాల్ సింగ్, సొరంగాలకు సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ నిపుణుడు క్రిస్ కూపర్, బీఆర్ఓ అదనపు డీజీ కేపీ పురుషోత్తం, మరో సొరంగాల నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రాలను సైతం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ భేటీకి రప్పిస్తోంది. ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి? ఎంత పురోగతి సాధించారు? ఇంకా తీసుకోవాల్సిన చర్యలేమిటి? గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు ఇంకేం చేయాలి? అనే అంశాలపై ఆయా శాఖలు/సంస్థల అధికారులు ఈ సమీక్షలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. అవసరమైతే సహాయక చర్యలను సోమవారం ఒక రోజు నిలుపుదల చేసి ఈ కీలక సమావేశానికి హాజరు కావాలని వారిని ప్రభుత్వం కోరింది. గత నెల రోజులుగా 650 మంది సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేయగా గల్లంతైన 8 మంది కార్మికుల్లో ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. సొరంగం కుప్పకూలిన ఫాల్ట్ జోన్‌లోని మట్టి, బండ రాళ్ల శిథిలాల కింద మిగిలిన ఏడుగురు నలిగిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతుండగా ఆ ప్రాంతంలో తవ్వకాలు నిర్వహిస్తే మళ్లీ సొరంగం కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆచితూచి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొననున్నారు.

**సహాయక చర్యలకు రూ.5 కోట్లు విడుదల**

ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న సహా యక చర్యలకు రూ. 5 కోట్లను మంజూరు చేస్తూ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశా రు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జీరో పాయింట్ వద్ద 40 మీటర్ల పరిధిలో సహాయక చర్యలు చేపట్టడం ప్రమాదకరమని అధికారులు తేల్చారు. ఆ ప్రాంతంలో సిమెంట్ సెగ్మెంట్స్ కుంగినట్లు నిర్ధారణ కు వచ్చి 'డీ1'వద్ద ఇనుప కంచె ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఇక అక్కడ సహాయక చర్యలు కష్టమేన ని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆచూకీ లభించని ఏడుగురి గుర్తింపుపై నీలినీడలు కమ్ముకున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఐక్యంగా పోరాడుదాం.. బీజేపీని అడ్డుకుందాం

29 పైసలే వెనక్కి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి రెండు రూపాయల 73 పైసలు అందుతున్నాయి. బిహార్‌కు ఆరు రూపాయల ఆరు పైసులు, మధ్యప్రదేశ్‌కు రూపాయి 73 పైసలు వెనక్కి పొందుతున్నాయి. అదే కర్ణాటక కేవలం 14 పైసలు, తెలంగాణ 41 పైసలు, కేరళ 62 పైసలు మాత్రమే వెనక్కు పొందుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్నుల వాటా చెల్లింపులు క్రమంగా తుగ్గుతున్నాయి. చివరికి జాతీయ ఆరోగ్యమిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60%-% 65 శాతం నిధులు దక్కుతున్నాయి.

**అలా పునర్విభజనను ఒప్పుకోం..**

మనది ఒకే దేశం.. దానిని గౌరవిస్తాం.. కానీ జనాభా ప్రాతిపదికున పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించం. అది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అధికారాన్ని కుదిస్తుంది. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలకు శిక్షగా మారుతుంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ గళం కోల్పోతాయి. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చెలాయిస్తాయి. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకుందాం. దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలి.

**వాజ్‌పేయి విధానాన్ని అనుసరించండి..**

ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర కూడా ఉంది. ఈ దృష్ట్యా ప్రోరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుంది. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సీట్ల సంఖ్యను పెంచకుండా ఏ విధంగా పునర్విభజన ప్రక్రియ జరిపిందో.. ఆ విధానాన్నే ఇప్పుడు అనుసరించాలి. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అదే తరహాలో ప్రారంభించింది. ఇప్పుడు అదే విధానాన్ని పాటించేలా.. మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో, సంఖ్యలో ఎటువంటి మార్పు తీసుకురాకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. ఈ అంశంపై తర్వాతి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిద్దాం. పోరాటాన్ని ఎలా ముందుకు తీసుకెళదామనే అంశంపై ఆ సమావేశంలో చర్చిద్దాం. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తాం.."అని రేవంత్ చెప్పారు.

**చెన్నై శ్రీకారం.. హైదరాబాద్ ఆకారం: రేవంత్ ట్వీట్**

హైదరాబాద్: ఉత్తరాదిని గౌరవిస్తామని.. రాజకీయాల్లోనైనా, విద్యావ్యవస్థలో నైనా పెత్తునాన్ని మాత్రం సహించబోమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తి ప్రకారం హక్కుల సాధనలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'వేదికగా పోస్టు చేశారు. "ఈ పుణ్యభూమి అంబేడ్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. కేవలం రాజకీయ ప్రయోజన కాంక్షతో పునర్విభజనను అస్త్రంగా ప్రయోగించి ఆ హక్కులను విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టింది. ఇక హైదరాబాద్ ఆకారం ఇస్తుంది"అని పేర్కొన్నారు.

# జస్టిస్ యశ్వంత్‌పై విచారణకు త్రిసభ్య కమిటీ

విధులు అప్పగించవద్దని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయను సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు.

**సీజేఐకి నివేదిక సమర్పించిన జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ**

జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు లభ్యమైన ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ తమ నివేదికను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించారు. యశ్వంత్ వర్మ ఇంట్లో నగదు లభించడంపై జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ అంతర్గత విచారణ చేపట్టారు. సాక్ష్యాధారాలు, సమాచారం సేకరించారు. సంబంధిత అధికారులతో చర్చించారు. అన్ని అంశాలతో నివేదిక సిద్ధం చేసి, సీజేఐకి అందజేశారు. దీని ఆధారంగా జస్టిస్ యశ్వంత్ వర్మపై సుప్రీంకోర్టు తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# దక్షిణాదిపై వివక్ష మరింత పెరిగింది



మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా చెన్నైలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరాలు కేటీఆర్ మాటల్లోనే.. "కేసీఆర్ ఆధ్వర్యంలో 14 ఏళ్లపాటు తెలంగాణ ఉద్యమం నడిపాం. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తిగా తీసుకున్నాం. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడటంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టబోతున్న నియోజకవర్గాల పునర్విభజనతో అనేక నష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత విధానాలతో దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. అందరం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. కానీ దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తూ, దేశాన్ని వెనక్కి నెడుతున్న రాష్ట్రాలకు లాభం చేకూర్చే విధంగా ఈ డీలిమిటేషన్ విధానం ఉంది.

**నియంతృత్వంవైపు దారి తీస్తుంది..**

దేశంలో ఒక ప్రాంతం ఇంకో ప్రాంతంపై ఆధిపత్యం చలాయించే విధంగా ఉండరాదన్నది ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు.. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం జరుగుతుతున్న అంశం. పరిపాలన, ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి. దేశ జీడీపీలో 36 శాతం భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గడానికే పరిమితం కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపులో కూడా తీవ్ర నష్టం జరగబోతోంది. నిధుల కేటాయింపులో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు పరిస్థితులు దారి తీసే అవకాశం ఉంది.

**సమాఖ్య స్ఫూర్తికి విఘాతం..**

కేవలం జనాభా ఆధారంగా పార్లమెంటు సీట్ల పెరుగుదల జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. అందరం భారతీయులమే. కానీ మనందరికీ, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమాఖ్య దేశం మనది అన్నది గుర్తుంచుకోవాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోయే 2047 నాటికి సూపర్ పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సాహం లభించాలి. అంతేతప్ప శిక్షించకూడదు. డీలిమిటేషన్ అనేది ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి వంటి అంశాలపైనే జరగాలి. ఇంత నష్టం జరుగుతున్నా మాట్లాడకుంటే చరిత్ర క్షమించదు." అని కేటీఆర్ పేర్కొన్నారు.



## వైయస్సార్ కాలనీకి సురక్షిత మంచినీరు అందించాలి. సిపిఎం

జన సముద్రంలో చింతలపూడి ప్రతినిధి మార్చి 22

2007వ సంవత్సరంలో ప్రారంభించబడిన వైయస్సార్ కాలనీ 18 సంవత్సరాల గడుస్తున్న కాలనీవాసులకు త్రాగడానికి సురక్షిత మంచినీటి సరఫరా అందించకపోవడం సోచనియం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ సూర్య కుమార్ వాపోయారు. కాలనీ నిర్మితమై దశాబ్దాలు గడిచి మూడు రాజకీయ పార్టీలు పరిపాలన చేసిన కాలనీవాసులకు మంచినీరు అందించలేకపోవడం పాలకుల చేతకానితనమని, కాలనీవాసులు ఎంతో కాలం నుండి మంచినీరు రోడ్లకై పోరాటం చేస్తున్నా పాలకుల నిమ్మకు నిరెత్తినట్లు ఉన్నారని, మాగోడు పెడచెవిన పెట్టారని సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా కాలనీవాసులు చెప్పారు.వై ఎస్ ఆర్ పేరుతో ఉన్న ఈ కాలనీకి వైయస్సార్ ప్రభుత్వంలో కూడా అభివృద్ధి పరచలేదని కాలనీవాసులు తెలియజేశారు.ఈ ప్రభుత్వమైనా మా గోడు వినిపించుకుని సురక్షిత మంచినీటి పైప్ లైన్లు వేయాలని ఎమ్మెల్యే కోరుతున్నామని చైతన్య యాత్ర బృందానికి తెలియజేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో దృష్టికి వచ్చినటువంటి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే భాగంగా ఈరోజు సిపిఎం బృందం మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతులతో కూడిన మెమోరాండాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పి. పాండురంగారావు, రామిశెట్టి సత్యనారాయణ, మహిళా సంఘం నాయకులు ఎం వరలక్ష్మి దేవి, కె.అనురాధ, ఆర్ ధర్మారావు పాల్గొని మెమోరండాన్ని నగర పంచాయతీ కమిషనర్ పావని కి అందజేశారు.



## ఇంకుడు గుంతలు కార్యక్రమం ప్రగడవరం పంచాయతీలో లోటిడిపి గ్రామ కమిటీ నాయకులు

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 22

చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ, మెట్టగూడెం గ్రామంలో ఈరోజు ఫారం పాండ్ (ఇంకుడు గుంతల) కార్యక్రమం, చక్రపు వెంకటలక్ష్మి పొలం లో, కార్యక్రమం ఎన్డీఏ కూటమి నాయకులతో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో, గ్రామ సెక్రటరీ, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు. తాళ్లూరి. చిన్నబాబు, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి. రాజారెడ్డి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అగ్నికిఆహుతైన టీడీపీ కార్యకర్త గంప చిన్న సుబ్బయ్య

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 22

రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామం బి సి కాలనికి చెందిన గంప చిన్న సుబ్బయ్య కుమారుడు గంప చిన్న సుబ్బయ్య పంట చెనుకి నిప్పు అంటుకున్నదని తెలిసి అక్కడికి వెళ్లి అగ్నిని ఆర్పే ప్రయత్నంలో మంటలు ఎక్కువైపోవడంతో సమ్మచిల్లి కింద పడడం జరిగి అగ్నికిఆహుతై సజీవదహనం అయ్యా డని స్థానికులు తెలియజేశారు



## మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధించండి

జనసముద్రం న్యూస్, జ్ఞనపురం, విశాఖపట్నం,మ్యాచ్22

మాదకద్రవ్యాల దుర్వినియోగం, యువత మరియు సమాజంపై దాని ప్రభావంపై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా సంస్థలకు ఇచ్చిన సూచనలకు ప్రతిస్పందనగా, సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాలకు చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ విద్యార్థులు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి ఈరోజు ఎయు కన్వెన్షన్ హాల్‌లో పోలీస్ శాఖ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల నుండి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ యువత ఏ రకమైన మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మరియు వారి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ముఖ్య అతిథి మరియు పోలీసు కమిషనర్ శ్రీ. శంకా బ్రతా బాగ్చి విద్యార్థులకు వివిధ రకాల మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటిని దుర్వినియోగం చేసే వ్యక్తులపై వాటి శారీరక మరియు మానసిక ప్రభావాల గురించి వివరించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు యువతకు దాని ప్రాప్యత వారిలో నిరాశ మరియు సంఘవిద్రోహ ప్రవర్తనకు కారణమవుతుంది, కొన్నిసార్లు తీవ్రమైన వ్యసన కేసులలో మరణానికి కారణమవుతుంది. ముఖ్యంగా మహిళలపై వివిధ రకాల సైబర్ నేరాల గురించి కూడా ఆయన వివరించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్య వ్యసనం – ఆరోగ్యంపై వాటి ప్రభావం మరియు యువతలో మాదకద్రవ్య దుర్వినియోగాన్ని అరికట్టడంలో విద్యా సంస్థల పాత్ర అనే అంశంపై వక్తృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించబడ్డాయి. సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి బిబిఎ విద్యార్థిని వై. సాయి ప్రణతి మరియు బిఎ మొదటి సంవత్సరం విద్యార్థిని చరిష్మా అడ్డూరి మొదటి బహుమతిని గెలుచుకున్నారు మరియు ముఖ్య అతిథి నుండి మెరిట్ సర్టిఫికెట్లను అందుకున్నారు.

# విజయవాడ నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభించిన,

### చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.





జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 22 కొత్త బస్సుల ద్వారా ఆర్టీసీ సేవలను మరింత విస్తృత పరుస్తున్నామని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం ఆయన జంగారెడ్డిగూడెం నుండి చింతలపూడి నూజివీడు విజయవాడ నూతన సర్వీస్ ఎక్స్ప్రెస్ బస్సును ప్రారంభించారు. బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ బస్సులో నియోజకవర్గమైన చింతలపూడి మార్గంలో, జంగారెడ్డి గూడెంలో నుండి చింతలపూడి నూజివీడు విసన్నపేట మీదుగా విజయవాడ తిరుగుతాయన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఆర్టీసీని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అన్నారు. సంస్థ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులతోపాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. చేను ప్రసాద్ రాష్ట్ర టిడిపి బీసీ సాధికార డైరెక్టర్

# బలభద్రపురం లో ఇంటింటి సర్వే చేపట్టడం ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారినీ గుర్తిస్తున్నాం

**ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు, ఎనిమిది మంది డాక్టర్లు, 98 సిబ్బంది ఆద్వర్యంలో ఆరోగ్య సర్వే..**

**ఆరోగ్య పరిస్థితి పై సమగ్ర డేటా సేకరణ..**

**శని ఆదివారాల్లో ఇంటింటి సర్వే ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారినీ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది..**



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,మార్చి:22 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్ర పురం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పర్యటించి, క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై విలేఖరులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, బలభద్రపురం గ్రామంలో 2492 గృహాలలో సుమారు 10 వేల మంది జనాభా ఉన్నట్లు క్యాన్సర్ కేసుల నమోదు నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేసి, ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. ఇందుకోసం 31 బృందాలను నియమించామని, ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య వివరాలు సేకరించడం జరుగుతోందని వెల్లడించారు. అందులో భాగంగానే గ్రామస్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసు కోవడం జరుగుతోందని పేర్కొన్నారు. వారి అభిప్రాయాలను కూడా పరిగణన లోనికి తీసుకోవడం,అందుకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ సేకరించిన డేటా ఆధారంగా 23 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.వారిలో వివిధ రకాలకు చెందిన క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.అంకలజిస్ట్ ల సూచనలు,సలహాలను అనుసరించి క్యాన్సర్ కేసుల గుర్తించి,తదుపరి వైద్య పరీక్షలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దుర్బలమైన ప్రాంతాలను గుర్తించి క్యాన్సర్ ప్రభావం ఉండడానికి గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని,ఇందుకు సమన్వయ శాఖల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోటోకాల్ ను అనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు కలక్టర్ ప్రశాంతి తెలియ చేశారు.వైద్య ఆరోగ్య అందించే నివేదికలు ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు కావడానికిగల మూల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం,కుటుంబ నేపథ్యం,వయస్సురీత్యా, వ్యక్తిగత ఆరోగ్య స్థితి ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు పై దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.కాకినాడ రంగారాయ మెడికల్ కళాశాల నుంచి స్పెషలిస్ట్ వైద్యులు తీసుకుని రావడం జరిగిందనీ,అంకాలజిస్టు వారి సూచనలనుఅనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లుతెలిపారు.జిజిహెచ్,ఆరోగ్య సేవా,ప్రవేటు ఆసుపత్రులలో క్యాన్సర్ కీ చెంది ఈ గ్రామానికీ చెందిన వారు తమ వైద్య సేవలు పొందుతున్న వివరాలను కూడా సేకరిస్తున్నట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కాకినాడ జిజిహెచ్ ఎస్పిఎం హెచ్ వో డి డా. పి సుజాత, 8 మంది వైద్యులు, 7 మంది స్పెషలిస్ట్ వైద్యులు, 31 టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు కొత్త వెంకటేశ్వర్లు (స్వామి) జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

### ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో





జనసముద్రంన్యూస్, మార్చి 22, కారంపూడి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద్ భోజనాల పంపిణీ ఈవారం దాతలుగా కీర్తిశేషులు కొత్త వెంకటేశ్వర్లు (స్వామి) జ్ఞాపకార్థం సహకరించిన వారు కొత్త గౌరమ్మ కుమారులు కొత్త ముక్తేశ్వరావు ధర్మపత్ని సావిత్రి, కొత్త వెంకట సీతారామాంజనేయులు ధర్మపత్ని నాగ సుజాత, కొత్త వెంకట మురళీకృష్ణ ధర్మపత్ని అనంతలక్ష్మి, కూతురు అల్లుడు మద్దు శ్రీనివాసరావు ధర్మపత్ని సుధావాణి సహకారం అందించడం జరిగినది. అన్నప్రసాద నారాయణ సేవా కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర్లు అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, కందుకూరి దేవి, సూరే ధనలక్ష్మి, భాను తేజ, సూరే గీత, చిన్ని అనంతలక్ష్మి, ఊటుకూరు వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి తిరుణాల సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన గురజాల డిఎస్పి.

జనసముద్రం న్యూస్ దుర్గి, మార్చి 22.

దుర్గి మండలం అడిగొప్పుల శివారులో నిదానం పాడులో వెలసిన శ్రీ నిదానం పాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ఈ నెల 23వతేదిన ఆదివారం అంగరంగ వైభవంగా జరుగుతుంది. కావున శనివారం శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న ఏర్పాట్లను గురజాల డి ఎస్ పి జగదీశ్ పర్వీక్షించారు. ఆలయ సహా యకమిషనర్ %ఽ%కార్య నిర్వాణాధికారి సైదమ్మ బాయి, సూపరింటెండెంట్ ప్రసాద్, వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు తో మాట్లాడారు. ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పరిసరా ప్రాంతం తిరిగి గమనించారు.కొన్ని సూచనలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పోలీస్ బందోబస్త్ అమ్మవారి చుట్టూ ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అవాంచనియసంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటామన్నారు. డి ఎస్ పి వెంట ఎస్సై సుధీర్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



## ఎ బి సి డి వర్గీకరణ బిల్లును అమలుచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు

జన సముద్రం న్యూస్ దుర్గి, మార్చి 22.

ఎ బి సి డి వర్గీ కరణ బిల్లును అమలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలకు యం ఆర్పీ ఎస్ మాదిగలు ధన్యవాదములు తెలిపారుఈ సందర్భంగా యం ఆర్ పి యస్ నాయకులు సీనియర్ నేత పులిమెల అన్నారా వు మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఈవిజయం. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి అశువులు బాశారు. వారికి ఈ విజయం అంకితం చేస్తూ అలుపెరుగని పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ అన్నకు రుణపడి వుం టాముఅనిఅన్నారు.చర్మకారులనేత పులిమెల నాగేశ్వర రావు మాట్లాడుతూ కృష్ణన్న సాదించిన ఈవిజయాని మన పిల్లలు పట్టుదలతో చదివి వు న్నతమై శిఖరాలను అందుకో వాలని అలాగే ప్రతి తల్లి తం డ్రులు ఎంతశ్రమైనపడి పిల్లలచదువువిషయలోవెనుకంజవేయవద్దనిచూసించారు యం ఆర్ పి యస్ సాదించిన విజయాన్ని అందుకొని కష్ట పడి చదవాలని అన్నారు ఈ కా ర్యక్రమంలో మాచర్ల యోహాను మాచర్ల రవి కుమార్ మాచర్ల చిన చంద్రయ్య మాచర్ల పురు షోత్తం పలువురు మాదిగ పెద్దలు పాల్గొని ఉత్సాహం తో మంద కృష్ణ మాదిగ అన్నకు జై జై అని కేరింతలు కొట్టారు

# మరణం లేని మహానేత ఎన్టీఆర్:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**పల్నాడు జిల్లా పెదకూరపాడులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే...**

**ఎమ్మెల్యే రాము సహచర ఎమ్మెల్యేలకు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికిన.... నెమలికల్లు గ్రామస్తులు**





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్. 22. మరణం లేని మహా నేత స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలం నెమలికల్లు గ్రామంలో టిడిపి నాయకులు ఎడ్లపల్లి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, టిటిడి బోర్డు సభ్యులు నర్సిరెడ్డితో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేలకు నెమలికల్లు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ పోలిమేర నుండి భారీ ర్యాలీగా విగ్ర ఆవిష్కరణ ప్రాంతానికి చేరుకున్న రాము మరియు సహచర ఎమ్మెల్యేలు ప్రజల నిరాజనాల మధ్య ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి... పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతు....తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహోన్నతుడు ఎన్టీఆర్ పుట్టిన గడ్డపై తాను జన్మించడం గర్వకారణమన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు తనకు దైవంతో సమానమన్నారు. సినిమా రంగంలో ఎన్నో పాత్రలకు జీవం పోసి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్...తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఓటర్లుగా మిగిలి పోకుండా, రాజకీయాలను శాసించే స్థాయికి తీసుకెళ్లి, పార్టీలోనూ, పాలనలోనూ అన్ని వర్గాల వారికి పదవులు ఇచ్చి....సంక్షేమ పథకాలకు అధ్యుడై ప్రజల హృదయాల్లో చిరంజీవిగా నిలిచి ఉంటారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రులు ప్రగతికి వారదులుగా నిలవాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**మామిడికొళ్ల గ్రామంలో గోల్డ్ అవార్డు సంస్థ ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**మంచి చేయాలనుకునే వారికి ప్రోత్సాహం అందించే ప్రభుత్వం రాష్ట్రంలో ఉంది:ఎమ్మెల్యే రాము**





పేదరిక నిర్మూలనకే సీఎం చంద్రబాబు పి.4 అమలు చేస్తున్నారు...

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.22.గ్రామాల ప్రగతిలో ప్రవాసాంధ్రులు వారదులుగా నిలుస్తూ.. ప్రజలకు మంచి చేయడంలో భాగస్వామ్యలు కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు మండలం మామిడి కోళ్ల గ్రామంలో గోల్డ్ అవార్డు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.11.45 లక్షల నిధులతో ఏర్పాటుచేసిన సురక్షిత త్రాగునీటి ప్లాంటును ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రత్యేకతలను గోల్డ్ అవార్డు ప్రాజెక్ట్ నిర్వాహకులు శ్రీవెన్ని జెట్టి ఎమ్మెల్యేకు వివరించారు. ప్లాట్ వద్ద ఏర్పాటుచేసిన బాక్సులో ఐదు రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల సురక్షిత త్రాగునీరు వస్తుందని జెట్టి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. మంచి ఆలోచనతో కేవలం ఐదు రూపాయలకే 20 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించేలా గ్రామంలో ప్లాంట్ ఏర్పాటు చేయడం మంచి విషయమన్నారు. మనం ప్రపంచంలో ఎక్కడ ఉన్న.. ఏ స్థాయికి చేరుకున్న... జన్మనిచ్చిన గ్రామాన్ని మర్చిపోకూడదని... గ్రామాల అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. మామిడికొళ్ల గ్రామానికి చెందిన గోల్డెన్ అవార్డు ప్రాజెక్ట్ సంస్థ నిర్వాహకులు ప్రజలకు మరిన్ని మంచి పనులు చేయాలని సూచించారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికే సీఎం చంద్రబాబు పి 4 ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజలకు మంచి చేయాలనుకునే వారిని ప్రోత్సహించే ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని రాష్ట్ర ప్రగతిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు నిర్వాహకురాలు శ్రీవెన్ని జెట్టిను ఎమ్మెల్యే రాము సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, సర్పంచ్ విజయలక్ష్మి, మండల టిడిపి నాయకులు చంద్రాల చిట్టిబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పాలేటి ఆంజనేయులు, తోట మల్లికార్జున రావు, తోట రాధిక, అల్లూరి శివ శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పొగాకు బేరన్లు దగ్ధం



జనసముద్రం న్యూస్

జీలుగుమిల్లి, మార్చి-22, మండల కేంద్రం జీలుగుమిల్లిలో రెండు వర్జీనియా బ్యారన్లు శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయి. వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన వంటిపల్లి సౌజన్య బేరన్ నెంబర్ 18134143, అవినాష్ కు చెందిన పొగాకు బేరన్ 18134142 ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిద అయ్యాయి ఈ ప్రమాదంలో సుమారు రూ. 8.00 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. బ్యారన్లు లతోపాటు, బాదులు, ట్రస్సులు పొయ్యి సామాగ్రి పొగాకు పూర్తిగా కాలి బూడిదయ్యాయి ప్రభుత్వం, పొగాకు బోర్డు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# గుండెపోటుతో కానిస్టేబుల్ ముకుంద మృతి

**అతని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**అశ్రునయనాల మధ్య స్వగ్రామం ఆమూరువాండ్లపల్లె లో ముకుందర పోలీస్ లాంచనాలతో అంతిమ వీడ్కోలు.**

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మార్చ్ 22

లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ.. విధి నిర్వహణలో బొమ్మన బోయిన ముకుందర, పిసి, 1518, వయసు 41 సంవత్సరాలు, 2009 బ్యాచ్ కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ , కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధినిర్వహణలో అంకితభావం తో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్వగ్రామం ఆమూరువాండ్లపల్లె లో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు. నిర్వహించారు, లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.వీ.కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ, డి.రవీంద్రబాబు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు లాంఛనాలతో, ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరపగా, అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. శోక సంద్రంలో ఉన్న "ముకుందర" కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మృతునికి భార్య, ఒక బాబు, ఒక పాప ఉన్నారు. ముకుందర అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మంచినీటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి...

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్

దామరచర్ల మండలం. మార్చి 22.(జనసముద్రం న్యూస్):మండలంలోని అన్ని గ్రామాలలో వేసవికాలం దృష్ట్యా మంచినీటి నివారణకు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు,ఇట్టి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే అనేక గ్రామాలలో మంచినీటి సమస్య మొదలు అయిందని ఎంపీడీవో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి గ్రామాలలో ఉండే బోర్లను,చేతిపంపులను వెంటనే రిపేర్లు చేయించి మంచినీటి సమస్యలను తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు అన్ని గ్రామాలలో రెండు పూటల వచ్చే విధంగా ఆర్ డేబ్లు ఎస్ డిపార్ట్మెంట్ అదికారులతో ప్రణాళిక తయారు చేసుకోవాలని ప్రభుత్వం చెప్పిన విధంగా గ్రామాలలో 24 గంటల కరెంటును కోతలు లేకుండా వచ్చే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని అన్నారు,లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు భైరం దయానంద్,పాపా నాయక్,కోటిరెడ్డి,ఎర్రనాయక్,ఖాజా మొహిద్దిన్,సుభాని తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు పంట...పొగాకు బేళ్లు చోరీ.

జన సముద్రం న్యూస్ ,మార్చి22.పుల్లలచెరువు.మార్కెట్ యార్డు కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న పొగాకు బేళ్లు చోరీకి గురయిన సంఘటన మండలకేంద్రమైన పుల్లల చెరువులో శుక్రవారం రాత్రి జరిగింది. బాధితుల వివరాల మేరకు..పుల్లల చెరువు నుండి సతకోడు వెళ్లే దారిలోగల తమ పొలాల్లోంగ్రామానికి చెందిన గాలి.కోటయ్య,సిహెచ్.సందేశ్,రాజేశ్వరరావు లు పొగాకు పంట ను పండించుకొని,మార్కెట్ యార్డుకు తరలించేందుకు తమ పొలాల్లో 30 పొగాకు బేళ్ళ ను సిద్ధంగా ఉంచారు. కానీ శుక్రవారం రాత్రి పొలాల్లో ఉన్న పొగాకు బేళ్ల చోరీకి గురయ్యాయని రైతులు లబోదిబో మంటున్నారు. ఆరుగాలం కష్టించి పండించినపంట దొంగల పాలయ్యిం దని రైతులు వాపోతున్నారు. దాదాపు మూడు లక్షల రూపాయల నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రపంచ జల దినోత్సవం లో

## భాగంగా లక్ష సేద్యపు నీటి కుంటల భూమి పూజ.

జన సముద్రం న్యూస్ కారంపూడి, మార్చి 22. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లక్ష సేద్యపు నీటి కుంటల పనులను ప్రారంభించడం జరిగింది. భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి ఎంపీడీవో మరియు ఇతర అధికారులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.





# నాగిరెడ్డిగూడెం లో2400 బెల్లం ఊట ధ్వంసం

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి22

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %a% ఎక్సైజ్ శ్రీలత మేడం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %a% ఎక్సైజ్ (ఎన్ఫోర్స్మెంట్ )ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %a% ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు అవులయ్య గారి ఆధ్వర్యంలో నాగిరెడ్డిగూడెం గ్రామంలో వి ఆర్ ఓ , గ్రామ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా నాటు సారాయి స్థావరాలపై దాడులు చేసి భూక్యా నాగరాజు అను వ్యక్తిని 30 లీటర్ల నాటసారాయితో మరియు 600 లీటర్ల బెల్లపు ఊట తో అదుపులోకి తీసుకుని వడిత్య బాలమ్మ అను మహిళ ను 15 లీటర్ల నాటు సారాయితో బాణావతు జ్యోతి అను మహిళ ను ఐదు లీటర్ల నాటు సారాయితో కేసులు నమోదు చేసి వడిత్య రామదాసు 20 లీటర్ల నాటు సారాయి 600 లీటర్ల బెల్లపు ఊటను , వడిత్య బాలరాజు 25 లీటర్ల నాటు సారాయి 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి మొత్తంగా నాగిరెడ్డిగూడెం గ్రామంలో 2400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి 95 లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరచుకోవడం అయినదని ఎక్సైజ్ సి ఐ పి .అశోక్ తెలిపినారు .ఈ దాడులలో ఎస్ పాండురంగారావు, అజయ్ కుమార్ సింగ్, సీఐ లు ధనరాజ్ ,సత్యవతి , నరసింహారావు , అబ్దుల్ కలీల్ జగ్గారావు పాల్గొన్నారు .తదుపరి నాగిరెడ్డిగూడెం గ్రామంలో ప్రచార రథంతో కాన్వాయి నిర్వహించారు.

# ఐపీఎల్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 22క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన లక్కిరెడ్డి పల్లి యస్ఐ రవీంద్రబాబు శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని లక్కిరెడ్డి పల్లి యస్ఐ రవీంద్రబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ మరియు రాయచోటి డిఎస్పి క్రిష్ణ మోహన్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు వారు తెలిపారు.. వారు అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు..బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.. ప్రత్యేక బృందం తో పాటు తాను తమ సిబ్బందిలు కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హొటల్స్ లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు..తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సూచించారు.



## రైతులు సేద్యపు నీటి కుంటలు నిర్మించుకోవాలి

**చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్**

లింగపాలెం, జన సముద్రం న్యూస్ మార్చి 22భూగర్భ జలాలు పెంపొదించడం కోసం రైతులు పొలాలలో సేద్యపు నీటి కుంటలను నిర్మించుకోవాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం ధర్మాజీగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేద్యపు నీటి కుంట (ఫారం పాండ్ )కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఫారం పాండ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూగర్భ జలాలను ఒడిసిపట్టుకొని తమ సొంత పొలాలలో సేద్యపు నీటి కుంటలు నిర్మించుకోవాలని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని అన్నారు. డ్వామా ఏపిడి శ్రీదేవి మాట్లాడుతూ పల్లపు ప్రాంతంలో వచ్చే నీటి ద్వారా ఇంకుడు గుంటలు నిర్మించుకొని భూగర్భ జలాల ద్వారా రైతులు వ్యవసాయ సాగు భూములను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. రైతు నిమ్మగడ్డ సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు సేద్యపు నీటి కుంటలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించుకోవడం, నీటి ద్వారా పంటల దిగుబడి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ల చలపతిరావు, నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి వరప్రసాద్, మాజీ సొసైటీ అధ్యక్షులు గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్, బీసీ నాయకులు గజ్జా వెంకటేశ్వరరావు, చెరువుగట్టు రామ్మోహన్రావు, ఇంచార్జి ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కె. వాణి,ఏపీవో వరలక్ష్మి,టిఏ నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ చంద్ర, బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు

# రైతులు, నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి ఎంపీ వల్లభనేని బాలశౌరి

**- ఎంపీ అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ ఇతర ప్రజాప్రతినిధులు**

జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. మార్చి.22. రైతులు, నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు అందించి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి బ్యాంకు అధికారులను కోరారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, పెడన, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా తదితర ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దివ్యాంగుల సంక్షేమం, గ్రామీణ నీటిపారుదల విభాగం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, రహదారులు భవనాలు, జాతీయ రహదారులు, పరిశ్రమలు, భూ రికార్డులు సర్వే, విద్యుత్, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష, చేనేత, మత్స్య, మున్సిపాలిటీలు, నైపుణ్య అభివృద్ధి తదితర శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగం, వాటి అమలులోని సమస్యలపై ఎంపి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. పథకాల అమలులోని సమస్యలను గుర్తించి వాటిని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి నివేదించడానికి అవకాశం ఉందన్నారు. మత్స్యకారుల కోసం వలలు, ఐస్ బాక్సులు, మోటార్ సైకిళ్లు, తదితర అవసరాల కోసం ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాలని, మిగిలిన శాఖలు సైతం వారి పరిధిలోని పథకాల అమలులో అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో డొంక రోడ్లను నిర్మించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిర్మాణంలో నిలిచిపోయిన పాఠశాలల భవనాలను తక్షణమే పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాలలోని తీర ప్రాంత గ్రామాలలో తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. రాబోయే వేసవి నిమిత్తం రూ.2 కోట్ల వరకు నిధులను మంజూరు చేస్తామని, ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందించాలన్నారు. నిత్యం అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి నాణ్యతను పరిశీలించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం



కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంచిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంతమంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించారని ఎంపీ వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. కౌలు రైతులకు సైతం రుణాలు సరిగా మంజూరు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని, దీనిలో సమస్య ఏంటని వ్యవసాయ అధికారులను అడగగా, భూయజమాని ఇదివరకే పంట రుణం తీసుకోవడం వల్ల కౌలుకు తీసుకున్న అదే భూమిపై రెండోసారి రుణాన్ని మంజూరు చేయడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయని తెలిపారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ ఈ సమస్యకు పరిష్కారంగా ఏం చేయవచ్చో సలహాలు, సూచనలు ఇవ్వాలని, దీనికోసం ఆయా శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అదేవిధంగా దేశంలోని బ్యాంకులన్నీ దాదాపు అధిక లాభాల్లోనే ఉన్నాయని, కానీ వ్యాపార నిమిత్తం బ్యాంకులు ఎక్కువగా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి మాత్రమే రుణాలను మంజూరు చేయడంలో ప్రాధాన్యతనిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాలలోని రైతులు, నిరుద్యోగ యువతను విస్మరిస్తున్నాయని ఎంపీ పేర్కొన్నారు. మంచి వివరణాత్మక ప్రాజెక్టు నివేదికతో (డిపిఆర్) ముందుకు వచ్చే యువతకు రుణ మంజూరులో అవకాశాలను కల్పించాలన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం మొదటి దశ పూర్తికానున్నదని, ఈ నేపథ్యంలో పోర్టు ఆధార పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే యువతకు రుణాలను అందించాలన్నారు. అదేవిధంగా రైతులు, మత్స్యకారులను సహృదయంతో పరిశీలనలోకి తీసుకుని రుణాలను మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో త్వరలో రుణమేళాను నిర్వహించనున్నామని, ముద్ర, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల రుణాలను అందించేలా ప్రణాళికలు రూపొందించామని, ఇందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. కృత్తివెన్ను మండలంలోని చినగొల్లపాలెం గ్రామంలో ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలలోని ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలను గుర్తించి నివేదిక సమర్పించాలని, అందుబాటులోని నిధుల నుంచి వాటిని సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని బరింకల గ్రామం వద్ద సముద్రపు పోటు నీరు పొలాల్లోకి చేరి చౌడు భూములుగా మారుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు నాబార్డు బ్యాంకు వద్ద ఉన్న క్లైమేట్ చేంజ్ నిధులను వినియోగించుకునేందుకు అవకాశం ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా



వచ్చే నిధులను సక్రమంగా సద్వినియోగం చేసేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్ పథకం ద్వారా వచ్చే నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గోల్డ్ కవరింగ్, కలంకారి, ఆటోనగర్, మత్స్య సంపద ఆధారంగా పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో 300 ఎకరాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్కు నిర్మాణం, 6వేల ఎకరాల్లో ప్రధాన పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీనికి బ్యాంకులు సహకారం అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు ఏ విధంగా జరుగుతుంది, పథకాల అమలులో లోటుపాట్లను సరి సరిచేసుకుని పరిష్కరించుకోవడం, సక్రమమైన నిర్ణయాలతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం బందరు పార్లమెంట్ సభ్యుల ఆధ్వర్యంలో దిశ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, సామాజిక భద్రతా పథకాలు, జల్జీవన్ మిషన్, గృహ నిర్మాణం తదితర పథకాల పురోగతిపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ సమావేశంలోని ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో తొలుత జెడ్పి సీఈవో కన్నామనాయుడు దిశ కమిటీలోని నామినేటెడ్ సభ్యులను ప్రకటించారు. తోట్లవల్లూరు మండలం నుంచి పిరటి సుజాత, మోపిదేవి మండలం అరజ సంధ్యారాణి, నందివాడ మండలం సింగాల రాధాకృష్ణ, పెనమలూరు మండలం లింగాల భాస్కరరావు, బాపులపాడు మండలం కసుకుర్తి రంగమణి, మచిలీపట్నం మండలం (శారదా నగర్) ఉడుముల బుజ్జి, నాగాయలంక మండలం నక్క విజయబాబు, మచిలీపట్నం మండలం (ఈడేపల్లి) మహమ్మద్ షాహీన, కృత్తివెన్ను మండలం నుంచి తిరుమణి బలరాం సభ్యులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వర్ రావు, ఇండియన్ బ్యాంక్ సీజీఎం సుజయ్ మల్లిక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం శైలేష్ కుమార్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జీఎం దీపక్ కుమార్ శ్రీవాస్తవ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం సీతారామారావు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ డీజీఎం అమిత్ కుమార్ శుక్ల, యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ డీజీఎం శ్రీకాంత్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం పి సతీష్, నాబార్డ్ బ్యాంక్ జీఎం డాక్టర్ కె వి ఎస్ ప్రసాద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పలువురు జడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కార్యకర్త గంధం బోసు చిత్రపటానికి పూలమాలలు వేసి న మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు

జనసముద్రం న్యూస్ జిరుగుమల్లి మార్చి 22 ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గంధం బోసు నాలుగు రోజుల క్రితం హత్య గురవడం చాలా అమానుషం, దురదృష్టకరం, బాధాకరమని బాలరాజు అన్నారు ప్రశాంతమైన ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నడూ కూడా ఇటువంటి సంఘటనలు జరగలేదని ఇటువంటి హత్యలు జరుగుతాయని ఎవరు కూడా ఊహించి ఉండరని ఆయన అన్నారు.. ఈ హత్య మీద అనేక అనుమానాలు ఉన్నాయని సమగ్రమైన, లోతైన విచారణ జరిగితే తప్ప ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి అవుతాయని, నిష్పక్షపాతంగా విచారణ చేయాలని బాలరాజు తెలియచేసారు. ట్రాన్సురెంట్స్ గా విచారణ



జరిగితే దోషులు ఎవరనేది తేలిపోతుందని, పోలీసు వారు త్వరగా దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.. బోసు వైయస్సార్సీపీ చురుకైన కార్యకర్తని, పార్టీ కోసం చాలా కష్టపడ్డాడని, ఈ తొమ్మిది నెలల కాలంలో కూటమి ప్రభుత్వాన్ని ఎక్కడెక్కడ నిలదీసి ప్రశ్నించారని బాలరాజు అన్నారు, ఇలా కష్టపడ్డ వ్యక్తి హత్యకు గురవడం అనేది చాలా విస్మయానికి గురి చేస్తుందని, ఏదేమైనా గాని నేను పోలీసు వారిని కోరుకునేది ఒకటేనని లోతుగా విచారణ చేసి దోషులు ఎవరైనా గానీ ఎంతటి వారైనా గానీ పట్టుకొని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని బాలరాజు డిమాండ్ చేశారు.. అలాగే బోసు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని బాలరాజు తెలియజేశారు..

# ప్రభుత్వం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేస్తోంది:- గుర్రం సురేష్

జనసముద్రం న్యూస్ మార్చి 22: డిండి :-

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తోందని నల్లగొండ జిల్లా డిండి మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు గుర్రం సురేష్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శనివారం అసెంబ్లీ ముట్టడి కార్యక్ర మానికి వెళుతున్న సురేష్ ను డిండి పోలీసులు ముం దస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధన పాలన చేస్తూ,ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు.






# లక్ష సేద్యపు నీటికుంటల పనుల ప్రారంభోత్సవం

జనసముద్రం న్యూస్, మార్చి 22, కారంపూడి. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లక్ష సేద్యపు నీటి కుంటల పనుల ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండలం కారంపూడి గ్రామపంచాయతీలో సేద్యపు నీటి కుంటకు భూమి పూజ చేసి ప్రారంభిచారు. ఈ కార్యక్రమములో ఎన్డీయే కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ఎంపిడిఓ గారు, ఈవో పిఆర్ మరియు ఆర్డీ, ఏపీవో ఈసీ, టిఏ లు , కూలీలు పాల్గొన్నారు.



# లక్ష యాభై వేల సేద్యపు నీటికుంటల ప్రారంభోత్సవం

జనసముద్రంన్యూస్ , మార్చి 22, మాచర్ల రూరల్.

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లక్ష యాభై వేల సేద్యపు నీటి కుంటల పనుల ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమం లో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల మండలం ఎంపీడీవో ఆర్ .పణికుమర్ సూచనల మేరకు శనివారం మాచర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఫారం పాండ్లు పనుల ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించటమైనది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, మేట్లు, ఉపాధి హామీ సిబ్బంది అయిన ఏపీవో. నాగ శ్రీనివాస్బీ జూనియర్ ఇంజనిర్ గోపీ టెక్నికల్ అసిస్టెంట్లు లూర్దుబాబు, కిషోర్ మరియు అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు మొదలైన వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మాచర్ల మండలం కంభంపాడు గ్రామపంచాయతీలో వెలనాటి నరసింహారావు పొలంలో సేద్యపు నీటి కుంట (ఫాం పాండ్ ) ను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆర్.ఫణికుమార్ , ఏ.పి. ఓ నాగ శ్రీనివాస్, జేఇ. గోపీ, పంచాయితీ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు , టిఏ. కిషోర్ , ఫీల్డ్ అసిస్టెంట్. వేమూరి లక్ష్మి దుర్గ నాగ మల్లేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు జూలకంటి సత్యనారాయణ రెడ్డి, వెలనాటి నరసింహారావు, కారుమంచి లింగయ్య, కారుమంచి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ కృష్ణ, కారుమంచి నరసింహారావు, కావూరి రామస్వామి, కంచర్ల కృష్ణయ్య మరియు ఉపాధిహామీ వేజ్ సికర్స్ పాల్గొన్నారు.



# అనుపు జలాశయంలో చేప పిల్లలు విడుదల

## 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసిన అధికారులు

జన సముద్రం న్యూస్ విజయపురిసౌత్, మార్చి22: విజయపురిసౌత్ అనుపు కృష్ణా జలాశయంలో 10 లక్షల చేప పిల్లలను అధికారులు శనివారం విడుదల చేశారు. మత్స్యకారుల జీవనోపాధిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. సంజీవరావు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచనలతో చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అప్పలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఫింగర్ లింక్స్ లో భాగంగా 10 లక్షల చేప పిల్లలను అనుపు జలాశయంలో విడుదల చేయడం హర్షనీయం అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే తమ మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఏడిఎ జగదీశ్వర్ రెడ్డి, స్థానిక మత్స్య శాఖ అభివృద్ధి అధికారి టీవీఏ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎం,హెచ్.లక్ష్మీనారాయణ తల్లిని పరామర్శించిన బి సి. రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గౌడ్

జనసముద్రం న్యూస్ మార్చి 22 ( పామిడి)

గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం లో ఉన్న టిడిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎం.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, తల్లికీ అనారోగ్యంతో ఉందని తెలుసుకున్న టీడీపీ, స్టేట్ బి సి అధికార ప్రతినిధి పవన్ గౌడ్, మరియు అనిల్ గౌడ్, టిడిపి,ఐ టి డి పి పులికొండ యాదవ్, శనివారం రోజున పామిడి ఎం,హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్య ఎలా ఉందని అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏడ వార్డు మాజీ కౌన్సిలర్ వై యు రామాంజనేయులు, పామిడి టౌన్ కన్వీనర్ జింకల రామకృష్ణ, మూడో వార్డు సూరి, టిడిపి నాయకులు తదితరులు హాజరయ్యారు.



# అంగన్వాడి కార్యకర్తలకు ముగిసిన పోషణ్ బీ పడ్డాయి బీ శిక్షణ కార్యక్రమం:

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు అంగన్వాడీ కార్యకర్తలకు 20 - 3 - 2025 నుండి 22 - 3 - 2025 వరకు నిర్వహించవలసిన మూడు రోజుల పోషణ భీ పడాయి బీ శిక్షణ కార్యక్రమంలో ఈరోజు చివరి రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇస్తే వచ్చే ప్రయోజనాలు గురించి తల్లులకు తెలియజేయాలని స్థూల , సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి పోషకాహార లోపం వచ్చినప్పుడు వాటి నుంచి ఎలా బయటపడాలనే దానిపై తల్లులకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రీస్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందించుట, పరిశుభ్రత, క్రమశిక్షణ గురించి వారికి తెలపాలని ప్రతినెల వారి బరువులు ఎత్తులు పరిశీలించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ విజయ్ కుమారి విశాలాక్షి సురేఖ రాణి పాల్గొన్నారు



# అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 22లక్కిరెడ్డిపల్లె ఉర్దూ స్కూల్లో శనివారం అంగన్వాడి కార్యకర్తల అందరికీ సిడిపిఓ పద్మావతమ్మ ఆధ్వర్యంలో సూపర్వైజర్లు పోషన్ బి పడాలి బి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు సిడిపిఓ పద్మావతమ్మ మాట్లాడుతూ తల్లుల రక్తహీనత, ఎత్తుకు తగ్గలేని పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి అని తెలియజేశారు, అలాగే కార్యకర్తలందరికీ నవచేతన ఆధార్ శీలా గురించి తెలియజేయడం జరిగింది నవచేతనలో 0 నుండి 3 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు సూపర్వైజర్ దాదుబి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసి ఎదుగుదల గురించి కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది మహిళ గర్భవతి అయినప్పటి నుంచి తల్లులకు మంచి పోషణ, పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల కాలం వరకు (1000 రోజులు) తీసుకోవాల్సిన జాగ్రత్తలు గర్భవతులు బాలింతలకు గ్రోత్ మానిటరింగ్, గర్భవతులకు ఇచ్చే సూక్ష్మ స్థూల పోషకాలు గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ సూపర్వైజర్స్ దాద్ బి, లక్ష్మీ దేవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సుకుమారి, రుక్మిణి, నాగమణి, వాణి, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తే అధినేత మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి.



జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 22. "కార్యకర్తే అధినేత' నినాదంతో తెలుగుదేశం పార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం .ప్రతి బుధవారం, ప్రతి నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి సమావేశాలు.పార్టీ కార్యక్రమాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు, అభినందనలు.





## పట్టణంలోని గడియార స్తంభం వద్ద జరిగిన ముఖ్య సమావేశం

మార్చి 22, మాచర్ల, జనసముద్రంన్యూస్.

మాచర్ల పట్టణం లోని 13,14,15,16,17,18,19వ వార్డు లకు సంబంధించి ముఖ్య సమవేశం గడియార స్తంభం వద్ద ఎంపీపి స్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెరదుర్గారావు,మున్సిపల్ కమిషనర్వేణు బాబు,మాచర్ల వాసు,మంజుల వెంకటేశ్వర్లు ,భీమవరపు శ్రీను,ఆకుల నరసింహారావు , రాజశేఖర్ , మెప్మా పీఓ అంజలి,దేరంగుల దాసరయ్య ,టీడీపీ బూత్ ఇన్చార్జిలు,సచివాలయం సిబ్బంది ,ఆర్పీలు పాల్గొన్నారు



## ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.22) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న సామజిక వేత్త,బిఆర్ఎస్ జిల్లా నాయకులు,డా.ర్యాకల శ్రీనివాస్ మృతుని నివాసం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000/-వేలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు,రాంపల్లి మల్లేష్,ఓరిగంటి కృష్ణ,ఓరిగంటి నాగరాజు, కృష్ణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అకాల మరణం ఓరుగంటి శ్రీనివాస్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ర్యాకల శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -

భువనగిరి మండలంలోనితాజ్పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ అకాల మరణం చెందడం జరిగింది అందుకుగా తన వంతు ఆర్థిక సాయం గా 5000 రూపాయల అందించిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు రాంపల్లి మల్లేష్ వరి వంటి కృష్ణ ఓరిగంటి నాగరాజు కృష్ణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మొగులమ్మ బస్తి కాలనీలో నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 23ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తి కాలనీలో రూ.35.00 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి యు జి డి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన గౌరవ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు మొగులమ్మ బస్తి కాలనీ లో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మొగులమ్మ బస్తి కాలనీ లో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని శనివారం రోజున యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని యు జి డి వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక



వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వివరాలు1.మొగులమ్మ బస్తి కాలనీ లో రూ. 35.00 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి యు జి డి నిర్మాణం పనులకుపైన పేర్కొన్న యు జి డి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీ జీ ఎం నాగప్రియ, మేనేజర్ ఝాన్సీ మరియు నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా జరిగే గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.22)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23,24,25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా జరిగే గ్రామీణ నిరసనలు,అదేవిధంగా 27,28, 29 తేదీలలో జరుగు ఎమ్మార్వో ఆఫీసు ముందు జరుగు ధర్నా కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.శనివారం రోజున సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జహంగీర్ మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ని పరిశీలిస్తే జిల్లాకు గాని,మండలానికి గాని కేటాయించింది శూన్యమని తెలిపారు.బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ కు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కేటాయించలేదని అన్నారు.బునాదిగాని కాలువ,పిల్లాయిపల్లి కాలువ,ధర్మారెడ్డిపల్లి కాలువల కోసం కొంత డబ్బు మాత్రమే కేటాయించారని తెలిపారు.కేటాయించిన డబ్బుతో కాలువల పనులు పూర్తి కావని అన్నారు.మూసి ప్రక్షాళన కోసం రెండు ప్రభుత్వంలో బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. బస్వాపురం రిజర్వాయర్ కు కేవలం 500 కోట్లు కేటాయిస్తే పనులు పూర్తి అయ్యేవని అన్నారు.జనవరి 26నుండి తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇవ్వలేదని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జిల్లాలో ఎక్కడ కూడా నిర్మాణం చేపట్టలేదని అన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో వరితో పాటు ఇతర బయటి పంటలు ఎండిపోయాయని,ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని,జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయరావుపేటలో సర్వేనెంబర్ 178 లో ఆ గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు.రాయరావుపేటలోని సర్వే నెంబరు 30, 31లో అర్ధరాత్రి పూట దొంగ చాటుగా మట్టిని తోవ్వుకొని వెళుతున్న మట్టి




మాఫియా మీద చర్యలు తీసుకోవాలని,అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలని జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.బీబీనగర్ లో ఇంటి ఆస్తి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు సంబంధిత పై అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్ధాంతరంగా ఆగిపోయిన వివిధ రకాల రోడ్లను,డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు.పెంచి ఇస్తామన్న పెన్షన్ డబ్బులను రెట్టింపు చేసి ఇవ్వాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ చెక్కులతోపాటు తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,కార్యదర్శి వర్గ సభ్యులు ఓవల్దాస్ సతీష్,పొట్ట యాదమ్మ నాయకులు రేసు రామచంద్రారెడ్డి,బాలబోయిన జంగయ్య,మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానాన్ని పంచుతూ... అభివృద్ధికి తోడ్పడుతూ

**- సమాజ మార్పునకు అలుపెరగని కృషి చేస్తున్న 'కుంజా సీతారాములు'**

**- క్రమశిక్షణకు మారుపేరు... ఎంతో మందికి ఆదర్శం**

**- అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న సీతారాములు'**

జన సముద్రం న్యూస్ భద్రాచలం, మార్చి 22:జ్ఞాన నిధి...జ్ఞాన గని, ఎదుటికి వారికి ఆర్థికంగా సహాయపడటం కన్నా వారికి ఆ డబ్బు, లేదా వారి సమస్యను పరిష్కరించుకునే జ్ఞానాన్ని మనం ఇవ్వగలగాలి. ఏజన్సీలోని మారుమూల ప్రాంతం పగిడేరులో పుట్టి అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసి టీచర్ ఉద్యోగాన్ని పొందారాయన, హాస్టల్ వార్డెన్గా కూడా సేవలందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఎదుటి వ్యక్తికి ఎంతో కొంత జ్ఞానాన్ని అందించాలని అనునిత్యం తాపత్రయ పడే, ఎదుటి వారికి సహాయం చేయాలనే సద్గుణం కలిగిన, నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే 'కుంజా సీతారాములు' గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం, ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఆయన అణువణువు అంబేద్కర్ ఆశయాలను పుణికిపుచ్చుకున్నారని చెప్పవచ్చు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో రాణించాలని చెబుతుంటారు. భూమి, మానవ సృష్టి, చట్టాలు తదితర విషయాలపై నేటి యువతకు



అవగాహన కల్పించేందుకు తానే స్వయంగా పలు పుస్తకాలు రచిస్తూ, వాటిని ఉచితంగా పలువురికి అందిస్తుంటారు. ఎదుటి వ్యక్తిని ఏ విధంగా తమ స్వార్థానికి ఉపయోగించుకోవాలనే నేటి సమాజంలో... ఎదుటి వ్యక్తికి ఏ విధంగా సహాయ పదాలనే నిరంతరం తపిస్తూ తనకు చేతనైన సహాయం నిస్వార్థం చేస్తూ... సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకుంటున్నారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు....తనకు సమాజం పట్ల, ఏజన్సీ ప్రాంత ప్రజల పట్ల ఉన్న సేవా భావంతో నా ప్రాంత ప్రజల్లో మార్పు తీసుకురావాలి, ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉపాధ్యాయుడిగా సేవలందించే సీతారాములు విఆర్ఎస్ తీసుకుని అనాడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ప్రయత్నించారు, కానీ ఆఖరి క్షణంలో జరిగిన కుటిల రాజకీయాలలో నిజాయితీకి మారుపేరుగా నిలిచే, తప్పుని ధైర్యంగా ప్రశ్నించే సీతారాములు వ్యక్తిత్వం కొందరికి నచ్చలేదు. దీని వలన ఎమ్మెల్యే అభ్యర్థి సీటును కోల్పోవలసి వచ్చింది.ఆదర్శంగా సీతారాములు కుటుంబం.. ..క్రమశిక్షణ మకు మారుపేరుగా నిలిచే కుంజా సీతారాములు భార్య ఉంగర మ్మ కూడా ఉపాధ్యాయురాలే. తన పిల్లలను సైతం ఉన్నతంగా తీర్చిదిద్దారు. పెద్ద కుమారుడు కుంజా వినయ్ సాగర్ దొర ఉపాధ్యాయుడు కాగా, చిన్న కుమారుడు విద్యాసాగర్ దొర కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. కుమార్తె స్వచ్ఛిత కూడా బేకరీ వ్యాపారం చేస్తూ నలుగురికి ఉపాధి కల్పిస్తుంది. తన పిల్లలతో పాటు ఎంతో మంది పిల్లలను సీతారాములు దంపతులకు విద్యాబుద్ధులు నేర్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా తోడ్పాటును అందించారు. 'ఎమ్మెల్యే అయి ఏజన్సీ ప్రాంత ప్రజల గళం అసెంబ్లీలో వినిపించాలనే సీతారాములు ఆశయం నెరవేరాలని ఆకాంక్షిద్దాం

## పెంచికలపేట లో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించిన బి సి | మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్.

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 22:

ఈరోజు పెంచికలపేట గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా ఉత్తమ పత్తి యాజమాన్య పథకం( బి సి ఐ ) నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి సి %×% మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతులు నీటి లభ్యత ఆధారంగా వేసే పంటలను ఎంచుకోవాలని, సరైన పద్ధతిలో మైక్రో ఇరిగేషన్ పద్ధతులు సాలు విడిచి సాలు పద్ధతిలో అవలంబించడం వల్ల మంచి దిగుబడులు సాధించడమే కాకుండా వాతావరణ మార్పులకు తట్టుకోవడానికి అనువైన పద్ధతులను నిర్మించిన వాళ్ళం అవుతామని తెలపడం జరిగింది.రైతులు తప్పకుండా సహజ ఆవాసాలను,ముఖ్యం గా నీటి ఆవరణ వ్యవస్థలను సంరక్షించు కోవాలని తెలపడం జరిగుంది.రైతులు తమ పంటక్షేత్రాలలో విచక్షణారహితంగా వినియోగించే రసాయన ఎరువులు,పురుగు ముందులు మరియు ఉయోగించిన ఖాళీ పురుగు మందు డబ్బాలను నీటి ఆవరణ వ్యవస్థలలో వదిలి వేయడం వల్ల ఆ వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయ నీటి వనరులు కలుషితం కావడమే కాకుండా,ఆ కలుషితాలు వర్షపు నీటి ద్వారా గ్రామంలోని చెరువు నీటి ఆవరణ వ్యవస్థలోకి చేరి, చెరువు నీటి ఆవరణ వ్యవస్థని,దానిలో నివసించే జలచరాలను నిర్వీర్యం చేస్తున్నాయని,వీటితో పాటుగా ఆ నీటిని త్రాగే పశువులు కూడా హానికి గురిఅయ్యే అవకాశం ఉందని తెలపడం జరిగింది.రైతులు వ్యవసాయ వ్యర్తాలే కాకుండా అధికంగా ప్లాస్టిక్ వినియోగించడం కూడా అనర్ధాలకి కారణం అవుతుందని తెలపడం జరిగింది. రైతులు




ముఖ్యంగా వాతావరణ మార్పులను గమనిస్తూ నీటి వనరుల ఉత్పాదకతను పెంపొందించడానికి ఫార్మ్ పాండ్స్,సూక్ష్మ నీటి పారుదల పద్దతులు పాటించాలని,నీటి సంరక్షణ పద్ధతులు చేపట్టకపోతే భవిష్యత్ తరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ క్షేత్ర సహాయకులు రావుల లత అక్కినపల్లి మౌనిక పెంచికలపేట గ్రామ రైతులు మహిళలు పాల్గొనడం జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 23 మార్చి,2025

# అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా నీటిని వృధా చేయకుండా ప్రజల్లో అవగాహన తీసుకొస్తాం



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 23

124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని జల మండలి కార్యాలయంలో ఉన్న అధికారులు జి.ఎం ప్రభాకర్, డి.జి.ఎం నాగప్రియ, మేనేజర్ ఝాన్సీ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను శాలువతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంచి నీటిని వృధా పోకుండా కాపాడుకోవాలని, అవసరమైతే ప్రతి బస్తిలోని ఇంటింటికి వెళ్లి నీటిని వృధా చేయకుండా ప్రజల్లో అవగాహన తీసుకువస్తామని, అలాగే ప్రతి బస్తిలోను ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకుని వర్షపు నీటిని వృధా అవ్వకుండా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికి నిత్యం మంచి నీటి సరఫరా అందిస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, యాదగిరి, జల మండలి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రక్త దానం చేసిన యువకులు




జనసముద్రంన్యూస్ మార్చ్ 23 మెదక్ జిల్లా
చిన్న శంకరంపెట మండలం

చిన్న శంకరంపేట్ మండలం కమరం తండకి చెందిన మెని బాయి గారికి అనారోగ్యం తొ ఇబ్బంది పడడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లారు. ప్లేట్ లెట్స్ పడిపోయాయి అత్యవసరం గా రక్తం ఎక్కించాలి అని డాక్టర్ లు తెలియజేయడం తొ సానీక్ష ఫౌండేషన్ సభ్యుడు నరేష్ దృష్టికి తీసుకోరావడం తొ అత్యవసరం గా స్పందించి తనతొ పాటు ఆరుగురు రక్త దాతలను తీసుకొచ్చిరక్తదానంచేయించారు.సంతోషించిన కుటుంబ సభ్యులు. దాతలు నరేష్, కుమార్,రమేష్,నరేష్, గోపాల్, నవీన్ వారిని అభినందించిన సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా డి శివ

# శ్రీ సీతారామాంజనేయ సాహితీ సంతోష్ దేవస్థానం పాలక మండలి ఘనంగా సన్మానం.



జనసముద్రంన్యూస్ మార్చ్ 23

భువనగిరి పట్టణంలోని స్థానిక భువనగిరి పోర్ట్ కింద స్వయంభు శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషిమాత టెంపుల్ నూతన దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ శాగంటి సురేష్ మరియు ధర్మకర్తలు పల్లెపాటి రామాంజనేయులు ,ధర్మకర్త వడిచర్ల మల్లేష్ ,ధర్మకర్త నాగారం శంకర్ ధర్మకర్త గుర్రం ప్రమీల శ్రీను గార్లకు ఘనంగా సన్మానించిన మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్మోహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పురాతనమైన దేవాలయం దాని అభివృద్ధి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి 150000 రూపాయల అందజేత



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 23

కూకట్పల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న G.రామారావు S/o లక్ష్మయ్య. వయస్సు 51 సంవత్సరాలు, లివర్ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి కుమారుడు మిథిల్ కూకట్పల్లి లోని గొట్టిముక్కలవెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది. వారికి 1,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది..ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మరియు కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా రామారావు భార్య అంజమ్మ మరియు వారి కుమారుడు మిథిల్ కు అందజేయడం జరిగింది...

ఈ సందర్భంగా అంజమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు..

# పదవ తరగతి పేద విద్యార్థినికి స్కూల్ ఫీజు చెల్లించిన యువ టీం కన్వీనర్ సూదగాని రాజు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి రాచమల్ల ఆలేఖ్య ఫీజు చెల్లించలేక పోవడంతో పదవ తరగతి పరీక్షలు రాయలేని పరిస్థితి తెలుసుకున్న యువ టీం కన్వీనర్ సూదగాని రాజు 32,500 వేల రూపాయలు చెల్లించి పరీక్షలకు మార్గం సుగమం చేశారు. ఫీజుకి సంబంధించిన చెక్ ని స్కూల్ కరెస్పాన్డెంట్ పడిగల పురందర్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతో మంది పేద విద్యార్థులకు యువ టీం తరపున స్కూల్ ఫీజు చెల్లించి విద్యా సంవత్సరం వృధా కాకుండా అదుకున్నామని తెలిపారు. ఇక ముందు కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాగా చదివే పేద విద్యార్థులకు యువ టీం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ టీం సభ్యులు పచ్చిమట్ల రాజు, పొత్నక్ సన్నీ, జంగిటి వరుణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



జనసముద్రం న్యూస్ మార్చి 23

చిన్న శంకరంపెట మండల గజగట్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మైసయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యక్షుడు మల్లేష్, మధుసూదన్ చేతుల మీదుగా రూ. 14000 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.22)జనసముద్రం న్యూస్

యాదగిరిగుట్ట తహశీల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.నయాబ్ తహశీల్దార్ మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని,ధరణిపై సమావేశం నిర్వహించారు.
ధరణిలోతప్పుడురిపోర్ట్‌పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే

**-ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్ట్ లేనా,ప్రజా పాలన లేదా**
**-అక్రమ అరెస్టులే మీ పరిపాలన ఎజెండా నా రేవంత్ రెడ్డి చెప్పాలి**
**-బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.22)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో శనివారం రోజున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండి.మున్నా,బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ ను ముందస్తు అరెస్టు చేసి బీబీనగర్ మండల పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మాట్లాడుతూ ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకుసాగుతున్నరేవంత్ సర్కార్.విద్యారంగానికి 15 % కేటాయించకుండా మోసం.కాంగ్రెస్ సర్కార్ పాలనలో విద్యారంగం అతలాకుతలం.ఇంతవరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం కుట్రపూరితం.సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశాడు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధ పాలన కొనసాగిస్తున్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయింది.అదేవిధంగా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేసినాడు. ఇంతవరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు గాని,ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వలేదన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ జెమిని ఎలక్షన్ల అభిప్రాయ సేకరణ.. బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం..





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గారి అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం యొక్క కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎలె చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కార్యక్రమ కన్వీనర్ పాదరాజు ఉమా శంకర్ రావు పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ1.75 కోట్లసంపదప్రజల సంక్షేమానికి ఉపయోగించవచ్చని అని,జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రాం నాథ్ కోవిధ్ గారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదం లో ముందుకు పోతుంది అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ అనుకూల కార్యక్రమాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది అన్నారు. అంబేద్కర్ గారు కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించే వారు అని అన్నారు. దేశ స్వాతంత్రం తర్వాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతి లోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహం తో ఆ జమిలి వ్యవస్థను విచ్చినం చేసారు అని తెలియచేసారు. పార్టీలకి అతీతంగా జమిలి ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృతం చేయాలి అని సూచించారు. వన్ నేషన్ వన్ఎలెక్షన్‌తోదేశంఆర్థికపురోగతినిసాధిస్తుందన్నారు .ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి ఆకవరం వై జయంతి, సుర్వి శ్రీనివాస్, నీలం రమేష్, దుర్గాపతి లక్ష్మీనారాయణ,పట్నం కపిల్, ఉడుత భాస్కర్, ఇండ్ల సత్యవతి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి,యటా వెంకట్, మెడి కోటేశ్, రత్నపురం శ్రీశైలం, బట్టు క్రాంతి, నాగరాజు, కానుకుంట్ల రమేష్, దాసరి స్వామి, కొలిచేలిమ మల్లికార్జున్, పెంట బోయిన నాగరాజు, నల్లమాస వెంకటేష్, పుల్ల శివ,కొల్లోజు సతీష్, పోతంశెట్టి భరత్, రావుల సంతోష్ ,తుమ్మల నాగేష్, ఎరుపుల శివ, వంతు సన్నీ, అజయ్, గాయపాక పృధ్వి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందనం చెరువు కట్టపై కంప చెట్లను తొలగించాలి

**చెరువు అలుగు నుండి చెరువు చివరి వరకు రైతులు,వృత్తిదారులను తమ పొలాల వద్దకు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చెయాలి-సిపిఎం డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.22)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం నందనం చెరువు కట్టపై కంప చెట్లను తొలగించి చెరువు అలుగు భాగము నుండి చివరివరకు గ్రామ రైతులు,వృత్తిదారులు తమ పంట పొలాల దగ్గరికి వెళ్లడానికి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున సిపిఎం పోరు బాటలో కార్యక్రమంలో భాగంగా నందనం చెరువును పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ,అంజయ్య మాట్లాడుతూ గతంలో చెరువు అలుగుకట్టపై నుండి,కట్టకింది భాగం నుండి రైతులు,వ్యవసాయ కూలీలు,గీత కార్మికకార్మికులు,మత్స్య కార్మికులు,వివిధ వృత్తులకు చెందిన వారు తమ బావుల దగ్గరికి,పంటపొలాల దగ్గరికి,వృత్తిదారులు తాడిచెట్లు ఎక్కడానికి వివిధ పనుల రీత్యా పోవడానికి బాట ఉండేదని అన్నారు.నేడు చెరువు కట్టపై కంపచెట్లు బాగా పెరగడం,కట్ట కింద భాగంలో చెరువు తూమ్ దగ్గర కాలువ తీసి కల్వర్టు నిర్మాణం చేసినారు కానీ కల్వర్టుపైన స్లాబు వెయ్యక పోవడం వలన రాకపోకలకుసాగించడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు.రైతులు తమ పొలాలకు పోవడానికి రెండు కిలోమీటర్ల దూరం పోయి తిరిగి రావలసి వస్తుందనిదానివల్ల రైతులు,వృత్తిదారులు,వ్యవసాయ కూలీలు ఇబ్బందులను పరిష్కరించి చెరువు కట్టపైన,కింది భాగమున కంప చెట్లు తొలగించి ఈత,ఖర్జూర,వేప,తుమ్మ,మేడి చెట్లను పెంచుటకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని హరితవనం కార్యక్రమంలో చెట్లు నాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలపై డివిజన్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ శాఖ అధికారి లావణ్యకి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు ఏదునూరి మల్లేష్,మండల కమిటీ సభ్యుడు కొండపురం యాదగిరి,శాఖ కార్యదర్శి కొల్లూరు సిద్ది రాజు,రైతు సంఘం మండల నాయకులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,రైతులు నిమ్మల రమేష్,కడమంచి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాయననందకరంగా శ్రీవారి వసంతోత్సవ సేవ... అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 22 :

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా శనివారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. నేటి ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించగా ఆలయ అర్చకులు కర్పూర మంగళహారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి..సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5 వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. భారత దేశంలో స్వర్ణగిరి క్షేత్రంలో తప్ప మరెక్కడా లేని జల నారాయణ స్వామి వారికి శనివారం సందర్భంగా నక్షత్ర హారతిని భక్తుల గోవింద నామ స్మరణల మధ్య సమర్పించారు

ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# పి ఓ సి ఎస్ ఓ బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు జమ

## భరోసా సెంటర్ ను సందర్శించి భరోసా సేవలను సమీక్షించిన జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 22

మహబూబాబాద్ జిల్లా ఎస్పి శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ నేడు భరోసా సెంటర్‌ను సందర్శించి, అందిస్తున్న సేవలను సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారి చొరవ తో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ. 20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది.

ఈ పరిహారం కేవలం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పి ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాయిదా పడకుండా వెంటనే విడుదల చేయించబడింది.

ఇట్టి విషయం పై కృషి చేసిన డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ సరవయ్య గార్లను ప్రత్యేకంగా అభినందించారు

**పరిహార పంపిణీ వివరాలు:**

ఎఫ్ఐఆర్ దశలో: 50 మంది బాధితులకు రూ. 12,50,000

చార్జ్‌షీట్ దశలో: 23 మంది బాధితులకు రూ. 5,75,000

తీర్పు (జడ్జిమెంట్) దశలో: 5 మంది బాధితులకు రూ. 2,50,000 ఎస్పి సూచనలు & సమీక్ష:

1. బాధితుల ఖాతాల్లోకి పరిహారం వేగంగా జమ చేయడానికి భరోసా యంత్రాంగం మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు.
2. బాధితులకు మానసిక, లీగల్ కౌన్సెలింగ్‌ను మరింత బలోపేతం చేసి, వారికి తగిన సహాయం అందించాలి.
3. భరోసా కేంద్రం సేవల గురించి మరింత అవగాహన కల్పించేందుకు స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.
4. మహిళలు, చిన్నారులు వేధింపుల నుంచి రక్షణ పొందేలా పోలీస్, భరోసా సిబ్బంది సమన్వయంతో పని చేయాలి అని అన్నారు.

భరోసా కేంద్రం సేవలపై ఎస్పి ప్రశంసలు

జిల్లా ఎస్పి భరోసా కేంద్రం బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. బాధితులకు ఎప్పటికప్పుడు సహాయంగా ఉండాలని, వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని సూచించారు.

ఈ సందర్భంగా, భరోసా కేంద్రం ద్వారా పరిహారం పొందిన బాధితులు, ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి హర్షం వ్యక్తం చేశారు.

భరోసా కేంద్రం మహిళలు, చిన్నారుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సహాయం పొందేందుకు ప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు.

ఈ కార్యక్రమంలో భరోసా టీం వారు జ్యోష్ణ, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక మరియు ఎస్ బి సిఐ చంద్రమౌళి రూరల్ సీఐ సర్వయ్య రూరల్ ఎస్సైదీపికా షీ టీం ఎస్సై సునంద మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళల ఫార్మసీ కళాశాల

## షీ టీం, భరోస, సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు"






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 22

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలఅదుపులోవిద్యార్థులుకీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద అన్నారు.

ఈ అవగాహన కార్యక్రమం నందు భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ మరియు భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నందు గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల విద్యార్థినీలకు సైబర్ నేరాలు, మహిళలపైఅత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.

విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలోవ్యక్తిగతఫోటోలువివరాలుపంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.

సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపైఅనుచితంగాఅసభ్యంగాప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. కళాశాల నందు ఎలాంటి ర్యాగింగ్ చర్యలకు పాల్గొనకుండా విద్యార్థులందరూ తమ చదువుపై దృష్టి సారించాలని కోరారు.

మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదుచేసినవివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థినిలకు సమస్యలు ఎదురైనప్పుడు వారి కాలేజీ యాజమాన్యంతో మరియు షీ టీం తో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు.

విద్యార్థిని విద్యార్థులందరికీ టీ. సేఫ్ ట్రావెల్ సేఫ్ యాప్‌గురించి ప్రతి ఒక్కరు దాని ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం స్వప్న రెడ్డి వారి అధ్యాపక బృందం మరియు 150 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జనగం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరును నామకరణం చేయాలి.

## ఉమ్మ గాని సత్యం ,మండ రాజయ్య గౌడ్లు డిమాండ్..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి, 22

మహబూబబాద్ జిల్లా బయ్యారం మండలంలో బయ్యారం మెయిన్ రోడ్డు నందు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నందు పాపన్న గౌడ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గా నామకరణం చేయాలని జరుగుతున్న డిమాండ్ ను గౌడ్ కులస్తుల ఆధ్వర్యంలో జనగంలో జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఒకరోజు దీక్ష మరియు దశల వారి కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన ఏజెన్సీ గౌడ్ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం గౌడ్ మరియు మండ రాజన్న గౌడ్ ఇరువురి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి మద్దతు తెలిపిన గౌడ కుల పెద్దలు మరియు గౌడ కులస్తులు..

ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మ గాని సత్యం గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్వగ్రామం కాలసానిపురం లో జన్మించారని వారి తండ్రి ధర్మన్న గౌడ్ అనీ ఆ రోజుల్లో నవాబులు, ఔరంగజేబు పరిపాలించిన ఆ కాలంలో ఇట్టి చాకీర్ల చేయిస్తున్నారని ఎస్సీ ఎస్టీలను బీసీలను చైతన్యపరిచి నవాబులకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తే ఆ రోజులలో ఉద్యమాలలో పాల్గొనే విధంగా ప్రజలను చైతన్యవంతం చేసిన వ్యక్తి మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని మరియు సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామం ప్రస్తుతం జనగం జిల్లా పరిధిలో ఉన్నందునజనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి జనగాంలో పోరాడుతున్న గౌడ కులస్తులకు ఉమ్మగాని సత్యం గౌడ్ సంఘీభావం తెలిపారు.

అదేవిధంగా రాష్ట్ర సభ్యులు మండ రాజన్న గౌడ్ మాట్లాడుతూ ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని మరి అదే విధంగా ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం జిల్లా ప్రస్తుతం జిల్లా జనగాం జిల్లా అయినందున అక్కడ గౌడ గీత కార్మికులందరినీ కలుపుకొని ప్రజాప్రతినిధులతో పాటు ఇతర కులాలను కలుపుకొని జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గా నామకరణం చేయాలని ఉప్పెత్తున్న డిమాండ్ ఉందని మరి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అసెంబ్లీలో పర్సనల్ లో ఉందనిఅన్నారనిఅదేవిధంగారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి కూడా ఇది న్యాయ సమంజసమేనా పోరాట వీరులను స్మరించుకునే సమయం ఇది మంచి పరిణామం అని కూడా సందర్భాలని మండ రాజన్న గుర్తు చేశారు. అదేవిధంగా హైదరాబాద్ ట్యాంక్ బండి నందు మరియు సచివాలయంలో కూడా సర్దార్‌సర్వాయిపాపన్న విగ్రహాన్ని పెట్టాలని అన్నారు.

ఇవిమాటలతోటేకాకుండా చేతలతోటి చూపించాలని ఇప్పటికైనా జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అన్నారు లేనియెడల కుల సంఘాలు మేధావులతోటి ఉద్యమాలు చేయాల్సింది వస్తుందని అంత దూరం తీసుకుని రాకముందే ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న పేరు జనగాం జిల్లాకు పెట్టాలని రాజన్న డిమాండ్ చేశారు. జనగం జిల్లా గౌడ కులస్తులందరికీ సంఘీభావం తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో కుల పెద్దలు బసవ వెంకన్న గౌడ్ సార్ మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్ గౌడ్ , కొత్త వినయ్ బాబు గౌడ్ మోడం సారయ్య గౌడ్ , కంకటి నారాయణ గౌడ్ , మండ రవి గౌడ్ సార్ , వల్లాల వెంకన్న గౌడ్ గండు నరేష్ కుమార్ గౌడ్ , గండు సురేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణం లో పదవ తరగతి వార్షిక పరీక్షలు: MEO కృష్ణవేణి

**- ఎస్.ఎస్.సి.- పరీక్షలు రాసే అభ్యర్థులకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం**

**- ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు మండల విద్యాధికారి పుష్పవేణి**



జనసముద్రంన్యూస్ చిన్న శంకరంపెట మండలం
మార్చ్ 23 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం లో ఈ నెల 21 నుండి ఏప్రిల్ 1 వరకు పదవ తరగతి పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వ బోర్డ్ ఆఫ్ సెకండరీ నిర్వహిస్తున్నది అని మండల విద్యాధికారి పుష్పవేని తెలిపారు.

రెండవ రోజు ప్రశాంతమైన వాతావరణం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని ఎంఈఓ తెలిపారు. చిన్న శంకరంపేట మండలం లోని జడ్పిహెచ్ఎస్ శంకరంపేట్, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయం, జెడ్.పి.హెచ్.ఎస్. చందంపేట, సూరారం, దరిపల్లి, మదూర్, శాలిపేట్, మిర్జాపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఎస్ ఎస్ సి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం తో పాటు, ఎన్ సి ఈ ఆర్ టి తో పరీక్షలు రాసే విద్యార్థులకు కలిపి 2025, ఏప్రిల్1వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నాయి పుష్ప వేణి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిర్జాపల్లి, శంకరంపేట, తెలంగాణ మోడల్ స్కూల్ లలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. వేసవి కాలం సృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సదుపాయం అన్ని సెంటర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం కలదు కావున అందరూ ఈ సౌకర్యం వినియోగించుకొని సమయానికి సెంటర్ కి చేరుకోగారు. తెలంగాణరాష్ట్రంలో6,49,275 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు నరేందర్ సింగ్,షాబొద్దీన్




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మార్చి 22:

చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల భగవాన్ ప్రసాద్ తండ్రి వెంకయ్య శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్ శనివారం వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకయ్య మృతదేహంపై పూలమాలలు వేసి,వారి మృతికి గల కారణాలను వారికుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోని వారిని ఓదార్చారు.వారి కుమారులు జిల్లెల భగవాన్ ప్రసాద్,జిల్లెల నాగరాజును పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసి వారి కుటుంబంలో మనో ధైర్యాన్ని నింపారు.మృతుడు జిల్లెల వెంకయ్య కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని వారి మృతి పార్టీకి తీరనిలోటు అని ఠాగూర్ నరేందర్ సింగ్,మహమ్మద్ షాబొద్దీన్ లు అన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా పాలన సాగించలేవు..

## వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి



వెల్దండ,మార్చి, 22(జనసముద్రం న్యూస్)

అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా పాలన ఎలా సాగిస్తామని మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి సీఎంను ప్రశ్నించారు..

వెల్దండ మండలానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులకుఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ఖండించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ..ఎలాంటి పిలుపు లేకున్నా మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,లింగం, శేఖర్,శ్రీనివాసులు, సైదులు, జగన్ లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టి సంవత్సరం అవుతున్నా ఇచ్చిన గ్యారంటీలను తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ పాలనలో అడిగితే అరెస్టులు,ప్రశ్నిస్తే అరెస్టులు, ఇచ్చినా వాగ్దానాలను నిలబెట్టుకునే రాజకీయ సామర్థ్యం కాంగ్రెస్ పార్టీ కి లేదని తెలంగాణ ప్రజలందరికీ నిరుపితమైందన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు బీఆర్ఎస్ పార్టీని గాని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు ఉన్నారు..

# శాలివాహన చక్రవర్తి జయంతి.

## చక్రవర్తి ఆశయాలను నెరవేరుదాం..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

నవీన శకపురుషుడు శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీ తాడురు అంజయ్య గారి ఆధ్వర్యంలో కుండల బజార్ శ్రీ మొల్ల మా ం బ చౌరస్తా వద్ద ఘనంగా జయంతి కార్యక్రమాలు చేసినారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ శాలివాహన చక్రవర్తి గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి హిందూ సమాజాన్ని ఉత్తేజపరిచిన గొప్ప చక్రవర్తి అతను మన కుమ్మరి కులములో జన్మించడం మన కుమ్మర్ల యొక్క అదృష్టంము ఈ జయంతి కార్యక్రమంలో కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు శ్రీతాడు అంజయ్య అధ్యక్షులు శ్రీ తాడూరు చంద్రయ్య భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ తాడురు నరసింహకార్యదర్శి శ్రీ బాల శంకర్ కోశాధికారి శ్రీ తాడురు రాజ్ కుమార్ తాడురు మల్లేష్ మాజీ కౌన్సిలర్ శ్రీ తాడురు బిక్షపతి గారుచిన్నాగారి క్రిష్ణ తాడురు క్రిష్ణా శ్రీతాడు రు ఆంజయ్య తాడురు రాజయ్య చిన్న గారి బాల్ రామ్ తాడురు క్రిష్ణా తాడురు రమేశ్ దొమ్మటి అంజయ్య తాడురు గణేష్ మరికొండ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఒక మొక్క నాటి బ్రతికిస్తే అమ్మ ప్రేమతో సమానం.

## హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 22

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మమునూరికి చెందిన తన మా బావ ఎలియ కి పూల మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ..... పర్యావరణ పరిరక్షణ కోసంమే నా జీవితాన్ని అంకితం చేసి పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతు. నాటిన మొక్కలను బ్రతికిస్తు. అన్ని సందర్భాల్లో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. నేను ఇచ్చిన మొక్కను వారి ఇంటి ఆవరణంలో మొక్కను నాటి ఆ ఫోటో పెట్టారని రాబోయే భావితరాలు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.కార్యక్రమంలో ఏలీయా తమ్ముడు పాల్గొన్నారు.

# మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
భువనగిరి పట్టణానికి చెందిన ఈద్గా లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతో ఈద్గాలో ఒక స్టోర్ రూమ్ బోరు మోటారు వజూ ఖానా కట్టడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది కావున ఈరోజు భువనగిరి ఎమ్మెల్యేకుంభం గారి ఆదేశానుసారం ఈద్గాలో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టడం జరిగింది ఎన్నో సంవత్సరాల నుండి ఈద్గాలో ముస్లిం పడుతున్న కష్టాలను చూసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి నిధులతో 10 లక్షలతో ఈద్గాలో పని ప్రారంభించారు. వారి బాధను అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి కృషిచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణ ముస్లిం సోదరులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం మాజీ కౌన్సిలర్ నజీమాసలావుద్దీన్ డిసిసి ప్రధాన కార్యదర్శి మజార్ వక్ బోర్డ్ మెంబర్ షరీఫ్ అడ్వకేట్ రహీం అడ్వకేట్ నిహాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలియాస్ మరియు పూర పాలక అధికారులు మరియు ముస్లిం మత పెద్దలు ఇక్బాల్ చౌదరి ఫరూక్ తౌఫీక్. జలీల్ సిరాజ్ జలీల్.మునీర్. మసూద్. అఫ్రోస్.బారి. రమేష్. ఇంకా తదితరులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి :బాణావత్ శంకర్ నాయక్

వెల్దండ,మర్చి,22(జనసముద్రం న్యూస్)
గత రెండు రోజుల క్రితం చారగొండ మండలం బోరబండ తండాలో ఇండియన్ ఆర్మీ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు కావున చారగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ కోరారు,
ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యదర్శి లస్కర్ నాయక్,వెల్దండ మండల ఉపాధ్యక్షుడు రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాడి లక్ష్మీపతి మరణం పార్టీకి తీరని లోటు




ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 22
ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు జాడి లక్ష్మీపతి. అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ లక్ష్మీపతి మృతి దేహానికి పూల మలాలు వేసి నివాళులర్పించారు అనంతరం పడే మోశారు
ఈ సందర్భంగా జనార్దన్ రాథోడ్ మాట్లాడుతూ లక్ష్మీపతి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఉద్యమంతో పాటు పార్టీ కార్యక్రమంలో వారు చురుకుగా పాల్గొనే వారని వారు లేని లోటు పార్టీకి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తు. వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని.బి ఆర్ ఎస్ పార్టీ తరపున వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు భారత్ చౌహాన్ పార్టీ మండల అధ్యక్షులు పంద్రా జైవంత్ రావు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్.కాటం రమేష్.సలీమోద్దీన్.సింగారే భారత్ కొమ్ము విజయ్ కలీం ఖాన్అంజాద్ఖాన్నితిన్శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 22:
హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ శాసనసభ సభ్యులు బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసి ఎల్కతుర్తి మండలం ఎస్సీ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభలో శాస్త్రీయబద్ధంగాబీసీలకు విద్య ,ఉద్యోగం,రాజకీయాలలో 42% రిజర్వేషన్లు మరియు ఎస్సీలను ఏ బి సి కేటగిరీలుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ బిల్లు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపామని పేర్కొన్నారు ఎల్కతుర్తి మండల ఎస్సీ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు గోడిశాల రాజయ్య కట్కూరి గౌతమ్ వల్లభాపూర్ అధ్యక్షులు ఇంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కేశవాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్ రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ జిలుగుల మాజీ సర్పంచ్ రావుల రమేష్ ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్ మాజీ వార్డ్ సభ్యులు బండి సుధాకర్ శ్రీకాంత్ రెడ్డి అంబాల రాహుల్ గాంధీ రమేష్ కొమురయ్య కృష్ణారావు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అభిలాష్ దూలం ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ బీసీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు



# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్ఠ జలాలపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 22
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు.
జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను



పాటించాలని తెలిపారు.
బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని,
రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతోవిద్యార్థులద్వారావారితల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.
భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.
అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిధుల ద్వారా అందచేయడం జరిగింది.
జిల్లాలోభూగర్భజలాలనుఉత్తమంగానిర్వహిస్తున్నటు వంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.
మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ





**-సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**
**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుంది**
**-మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.22)
జనసముద్రం న్యూస్ నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం చౌరస్తా నుండి దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ గాంధీ విగ్రహం వరకు నాగారం మున్సిపాలిటీ మరియు దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హమిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్,చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు,కీసర మండల్ అధ్యక్షులుకోళ్లకృష్ణ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత,నాగారం మున్సిపాలిటీవైస్చైర్మెన్మల్లేష్యాదవ్,దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్అధ్యక్షుడుతోటకూరరాహుల్యాదవ్,దమ్మాయిగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లిశోభారాణి,నాగారం,దమ్మాయిగూడమున్సిపాలిటీయూత్కాంగ్రెస్అధ్యక్షులుశ్రవణ్రెడ్డి,అఖిలేష్,కీసరయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,నాగారం, దమ్మాయిగూడ,మున్సిపాలిటీ,మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్సీ సెల్ బీసీ సెల్,మైనారిటీ సెల్,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచన -మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.22)
జనసముద్రం న్యూస్ శామీర్ పేట్:-
ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్తర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్ పేట్ మండల్ పరిధిలోని పొన్నాల గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,పలువురు నాయకులతో కలిసి శంకుస్థాపన చేసినారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్,భీమిడి జైపాల్ రెడ్డి,శామీర్పేట్ మండల్ అధ్యక్షులు వైస్ గౌడ్,గడ్డం రమేష్ ఉప సర్పంచ్ శామీపెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,పొన్నాల గ్రామం మాజీ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ మేడబోయిన రమేష్,శామీర్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు జాతీయ పవర్ జనరేషన్ ఎఫిషియెంట్ అవార్డు-2025

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి22:

గోవాలో కౌన్సిల్ అఫ్ ఎన్విరో ఎక్షలేన్స్ వారు నిర్వహించిన ఒక కార్యక్రమంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కి 2 అవార్డులు లభించాయి. కౌన్సిల్ అఫ్ ఎన్విరో ఎక్షలేన్స్ వారు నిర్వహించిన " 4వ జాతీయ పవర్ జేనేరేషన్ ఎనర్జీ ఎఫిసియెంట్ అవార్డ్స్-2025" లో భాగంగా1) ఎనర్జీ ఎఫిసియెంట్ యూనిట్ కేటగిరి లో 500 మెగావాట్ ఆపైన గల థర్మల్ విద్యుత్ యూనిట్ లలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కి "ఎక్షలెంట్ ఎనర్జీ ఎఫిసియెంట్ యూనిట్ అవార్డు-2025" వరించింది. ఈ అవార్డు ని ఎస్టిపిపి తరుపున శ్రీ పి. అప్పారావు, ఎస్ఈ (ఈ & ఎం) అందుకున్నారు.

2)పారిశ్రామిక రంగంలో మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు ఇటీవల ప్రవేశ పెట్టిన " నేషనల్ ఎనర్జీ ఎఫిషియంట్ ఉమెన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ - పబ్లిక్ సెక్టార్ " అనే కేటగిరి లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో మానేజర్ ఫారెస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారి శ్రీమతి బి.







చంద్రమణి గారికి వారి యొక్క సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.ఇటీవల కాలంలో సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ చొరవతో మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా, మహిళా ఉద్యోగులను బొగ్గు గనులలోకి, అలాగే విద్యుత్ కేంద్రానికి తీసుకోవడం జరిగింది. ఈ అవార్డులు రావడం పట్ల ప్లాంటు ఎస్టిపిపి ఇంచార్జి ఈడి కే. శ్రీనివాసులు డైరెక్టర్(ఈ &ఎం) డి. సత్యనారాయణరావు హర్షం వ్యక్తం చేసి, ఉద్యోగులను అభినందించారు.జాతీయ స్థాయిలో ఈ అవార్డులు రావడం పట్ల సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ గారు సింగరేణి సంస్థ చేపడుతున్న మహిళా సాధికారత మరియు పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన చర్యలను మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని తన హర్షం ప్రకటించారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

## -మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 22)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్

మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజుల పాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,మాజీ ఛైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర అజయ్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## - జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సంపత్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో అకాలవర్షాలతో దెబ్బతిన్నటువంటి మొక్కజొన్న వరి పంటలను జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతి సారపు సంపత్ రైతులతో కలిసి పరిశీలించి మండల వ్యవసాయ అధికారులను రప్పించి చూపించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

చొప్పదండి మండలంలో కేవలం రుక్మాపూర్ గ్రామంలోని కంకి దశలో ఉన్న 60 ఎకరాల మొక్కజొన్న , కోత దశకు వచ్చిన 70 ఎకరాల వరి పొలాలు గాలి దుమారం తో వచ్చిన ఆకాల వర్షంతో పూర్తిగా నేల కొరిగి పోయాయని పీచు దశలో ఉన్న మొక్కజొన్న వారం రోజులలో కోయవలసిన వరి పంట నేల కొరిగిపోయి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని చొప్పదండి మండల రైతులతో పాటు రుక్మాపూర్ రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా పర్యటించి రైతులను కలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మండల కాంగ్రెస్ నేతలు



చొప్పదండి

(జనసముద్రం న్యూస్):

చొప్పదండిమండలం కొలిమికుంట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన భారీవర్షాలకుదెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మండల కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ పరంగా వారికి తగిన సహాయాన్ని అందచేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడెటి డేవిడ్, మావురపు రాములు, కడారి శంకర్, గుంటి స్వరూప, చుప్ప శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్,రమణ రెడ్డి, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దొంగరిరమేష్, మారం శ్రీనివాస్, కూకట్ల తిరుపతి, నల్లాల అఖిల్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,ఎండి రజాక్, విద్యాసాగర్, కల్లెపెల్లి అజయ్ బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







# అకాల వర్షం అపార నష్టం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట

మండలం మార్చి 23 మెదక్ జిల్లా

శుక్రవారం అర్ధరాత్రి ఇదురుగాలులతో కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చిన్న శంకరం పేట మండలం జంగరాయి లోని వైకుంఠదామం రేకులు ఎగిరిపోయాయి. జంగరాయి శివారులో ఓ రైతు పొలం వద్ద భారీ వృక్షం నేల వాలింది. ఎంపీడీఓ దామోదర్ పరిశీలించారు. సూరారంలో ఈదురుగాలులకు నవనీత నివాస గృహం రేకులు ఎగిరిపోయాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు బాదిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని భరోసాను కల్పించారు.




# అక్రమ అరెస్టులను సహించేది లేదు-:బంధారపు అజయ్ కుమార్ గౌడ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

బిఆర్ఎస్ వై, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో ముందస్తుగా అరెస్టు చేసి చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది, ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి అరెస్టుల వాళ్ళ ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప వేరే ఏమీ లేదు అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టుల అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాల రాస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, త్వరలో బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్ట్ కార్యక్రమంలో చొప్పదండి యువజన విభాగం నియోజకవర్గం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తి విజయ్, మండల ప్రధాన కార్యదర్శి జనప శేఖర్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్, విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్ మండల్ జనరల్ సెక్రెటరీ దాసరి అనిల్ మోదుంపల్లి రాజేందర్ పోరండ్ల నితీష్ ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ మార్చి 22

మహబూబాబాద్ జిల్లాలో సారాయి నిర్మూలన కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కురవి మండలంలోని చెర్ల తండా, బయ్యారం మండలంలోని చుంచుబంధం తండా, గార్ల మండలంలోని బాలాజీ తండా మరియు మహబూబాబాద్ లోని కమ్మల బండ తండా లలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ & డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి ఆధ్వర్యంలో సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది ఇట్టి దాడుల్లో (12) గురు ముద్దాయిలపై కేసులు నమోదు చేయడం జరిగింది, మరియు

(78) లీటర్ల సారాయి,(50) కిలోల బెల్లం, (30) కిలోల పటిక ను సీజ్ చేసి (300)లీటర్ల

బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగింది. మరియు సారాయి రవాణాకు ఉపయోగిస్తున్నటువంటి (03) ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది తర్వాత వారిని సంబంధిత తహసీల్దార్ గారల ముందు బైండోవర్ చేయటం జరిగింది.ఇట్టి దాడులలో ఎక్సైజ్ ఎస్సై లు జి. మౌనిక & ఆర్ .కిరీటి, హెడ్ కానిస్టేబుళ్లు మధు, శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్స్ యాదగిరి, రాజు, శేఖర్, వెంకన్న, నర్సింగరావు మరియు భవాని పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమం కొరకు 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

**ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రికి, శాసనసభ వ్యవహారాల మంత్రికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ**



జనసముద్రం న్యూస్ మార్చి 22 జిల్లా స్టాఫ్ రిపోర్టర్

టెంపుల్ టౌన్ భద్రాచలం.

బ్రాహ్మణ సంక్షేమం కొరకు 100 కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. రమణ శర్మ,, ప్రచార కార్యదర్శి బి. రామాచార్యులు తెలియజేశారు.

బ్రాహ్మణ శ్రేయోభిలాషు లు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బట్టి విక్రమార్క, ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ శాఖామాత్యులు శ్రీ దు ద్దిళ్ల శ్రీధర్ బాబు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం .వెంకట్రావు లకు ధన్యవాదాలు తెలిపారు.నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులపంపిణీ లో కూడా బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ముఖ్యమంత్రి గారికి, పిసిసి అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

# రైల్వే వంతెన పనులను పరిశీలించిన జేఏసీ కన్వీనర్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 22)

జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ కొండాపూర్ రైల్వే వంతెన పనులను జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి పరిశీలించారు.వంతెనకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగిస్తే కొంత ట్రాఫిక్ తగ్గుతుందని,రోడ్డుకి అడ్డంగా ఉండటం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగేష్ గుప్తా,జంగయ్య,ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram